/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
మంగళవారం
04-07-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 179
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

ఆషాఢ మాసం, మంగళవారం, తిథి : పాడ్యమి మ.01.38 వరకు, నక్షత్రం: పూర్వాషాఢ, ఉ :08.25 వరకు, వర్జ్యం: ఉ.09.12-10.37 వరకు, దుర్ముహూర్తం: ఉ.08.26-09.18 వరకు, రాహుకాలం: మ.03.35-05.13 వరకు



## జులై 13న చంద్రయాన్ 3 ప్రయోగం..

జులై 13-19 వరకు లాంఛ్ విండో అందుబాటులో ఉంది

ఇస్రో చీఫ్ అధికారిక ప్రకటన 5

# మంత్రిమండలి భేటీ ఫలప్రదం



ముగిసిన కేంద్రమంత్రి మండలి సమావేశం

దాదాపు ఐదు గంటలపాటు సాగిన కేంద్రమంత్రి మండలి భేటీ

రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, ప్రభుత్వ ప్రాధాన్యతా అంశాలపై చర్చ

వర్షాకాల సమావేశాలు, తీసుకురానున్న కీలక బిల్లులపై చర్చ

విధానపరమైన నిర్ణయాలపై విస్తృతంగా చర్చ : ప్రధాని వెల్లడి

ఎన్డీఏ-2లో ఒకసారి మాత్రమే మంత్రిమండలి విస్తరణ చేసిన ప్రధాని

వివరాలు.. 5లో



# క్వాలిటీ సర్టిఫికేషన్ తప్పనిసరి



వైయస్సార్ సంపూర్ణ పోషణలో నాణ్యత ఉండాలి

సకాలంలో క్వాలిటీ సరుకులు అందచేయాలి

టేక్ హోం రేషన్ సరుకులన్నీ అత్యంత నాణ్యంగా ఉండాలి

మహిళా, శిశు సంక్షేమ శాఖపై సీఎం జగన్ సమీక్ష

ఆరోగ్యం, పారిశుద్ధ్యం, పౌష్టికాహార రోజుగా నెలలో రెండుసార్లు

పీపీ-1, పీపీ-2 తరగతుల విద్యార్థులకు ఇచ్చే పాఠ్యప్రణాళికపైనా కూడా ప్రత్యేక శ్రద్ధ

అంగన్‌వాడీ సెంటర్లలో నాడు-నేడు పనులపైనా సీఎం సమీక్ష



వివరాలు.. 2లో

## అంబులెన్స్ సేవలు బలోపేతం



కొత్తగా 146 అంబులెన్సులు

108 అంబులెన్స్‌లను జెండా ఊపి ప్రారంభించిన సీఎం జగన్

2020లోనే మండలానికో 108ను సమకూర్చిన రాష్ట్ర ప్రభుత్వం 2

## మేమంతా గర్వపడుతున్నాం

డల్లాస్ నాటా తెలుగు మహాసభల్లో సీఎం జగన్ సందేశం




## రాంగ్ సిగ్నలింగ్ వల్లే రైలు దుర్ఘటన

రైల్వే సేఫ్టీ కమిషన్.. దర్యాప్తు నివేదికను రైల్వే బోర్డుకు సమర్పించింది 5

ఘటనపై కుట్ర కోణం ఆరోపణలు రావడంతో రైల్వే బోర్డు సిఫారసు మేరకు రంగంలోకి దిగిన కేంద్ర

## సంచలనం రేపుతున్న లేఖ



వారంలో హైదరాబాద్-ఢిల్లీ రూట్‌లో బాలాసోర్ లాంటి ప్రమాదం.. రైల్వేకి హెచ్చరిక లేఖ? 5

## మంచిమాట

బతకడం తెలిసినవాడు
వాడి బతుకు గురించి
ఆలోచిస్తాడు ..
బతకడం చేతకానివాడే
పక్కనోడి బతుకు గురించి
ఆలోచిస్తాడు ...!

శుభోదయం

# వైద్య ఆరోగ్యం, గ్రామీణ వృద్ధాల నిర్మూలన

## అధికారులతో సీఎస్ జవహర్ రెడ్డి సమీక్ష



**విజయవాడ, జూలై 3 (మనం న్యూస్):** రాష్ట్రంలో వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ కార్యక్రమాలపై సోమవారం విజయవాడలోని సిఎస్ క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి యంటి.కృష్ణబాబు, డా.వనిత, మహిళా శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి, ..మిగతా 2లో

# మహిళలకు రక్షణ ఏదీ

దాడులు, అత్యాచారాలు నిత్యకృత్యం

నిత్యావసర ధరలతో సతమతమవుతున్న తల్లులు

టీడీపీ అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే మహిళా శక్తి సంక్షేమ పథకం అమలు చేస్తాం

పెట్టుబడులు తీసుకొస్తాం

పేదరికం లేకుండా చేస్తాం

ప్రపంచంలో ఏపీని నెంబర్ 1గా చేస్తాం

మహాశక్తితో లోకేష్' పేరిట

మహిళలు, యువతులతో ముఖాముఖి



**నెల్లూరు, జూలై 3 (మనం న్యూస్):** జగన్ ప్రభుత్వంలో మహిళలపై దాడులు, అత్యాచారాలు పెరిగిపోయాయని నానాలోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యవసర సరుకులు, కూరగాయలు, గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగి పోయాయన్నారు. మద్యపాన నిషేధం అమలుచేస్తానని చెప్పి.. ఇప్పుడు రాష్ట్రంలోని ప్రతి వీధిలో మద్యం పారేలా చేశారని లోకేష్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ యువనేత, మాజీ మంత్రి నారా లోకేష్ 145వ రోజు యువగళం పాదయాత్ర నెల్లూరు జిల్లాలో విజయవంతంగా సాగుతోంది. సోమవారం ఉదయం ..మిగతా 2లో



# ముగింపు దశకు పోలవరం పోరుకేక

యాత్రకు భారీగా ప్రజా మద్దతు

యాత్రలో కలిసి నడిచిన బాధితులు

నేడు విజయవాడలో ముగింపు సభ 2

# వారాహి యాత్ర విజయవంతం

వైసీపీ నేతలు రైతుల నుంచి కూడా దోచుకుంటున్నారు

పాలన చేతకాక రూ.వేల కోట్లు దుబారా చేస్తున్నారు

పవన్‌తో కలసి నడిచేందుకు ప్రజలు సిద్ధం

ఓర్వలేకనే వైసిపి నేతలకు విమర్శలు

వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ అవసరం ఉంది

జనసేన నేత నాదెండ్ల మనోహర్



**గుంటూరు, జూలై 3 (మనం న్యూస్):** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేపట్టిన వారాహి యాత్ర గోదావరి జిల్లాల్లో ఊహించిన దానికన్నా విజయవంతం అయ్యిందని జనసేన నేత నాదెండ్ల మనోహర్ అన్నారు. వారాహికి వచ్చిన స్పందనతో ..మిగతా 2లో



శ్రీవారి ఆలయంలో..

## ఆషాఢ మాస గురు పౌర్ణమి గరుడ సేవ

సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు గరుడునిపై ఆలయ మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించిన స్వామి వారు 2



## ఆషాఢ మాస గురు పౌర్ణమి
# గరుడ సేవ

తిరుమల, జూలై 3, మనం న్యూస్ : తిరుమల శ్రీవారి ఆలయంలో సోమవారం రాత్రి 7 గంటలకు గరుడ వాహన సేవ ప్రారంభమైంది. సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు గరుడునిపై ఆలయ మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు. గరుడ వాహనం-సర్వపాప ప్రాయశ్చిత్తం పౌరాణిక నేపథ్యంలో 108 వైష్ణవ దివ్యదేశాలలోనూ గరుడసేవ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. గరుడవాహనం ద్వారా స్వామివారు దాసానుదాస ప్రపత్తికి తాను దాసుడని తెలియజెబుతారు. అంతేగాక జ్ఞానవైరాగ్య ప్రాప్తికోరే మానవులు జ్ఞానవైరాగ్య రూపాలైన రెక్కలతో విహరించే గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తకోటికి తెలియజెబుతున్నాడు. వాహన సేవలో తిరుమల పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, విజిఓ బాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముగింపు దశకు పోలవరం పోరుకేక

విజయవాడ, జూలై 3 (మనం న్యూస్): పోలవరం పోరుకేక యాత్ర ముగింపు దశకు చేరుకుంది. 14వ రోజు సోమవారం గన్నవరం నుండి బయలుదేరిన పోలవరం పోరుకేక మహా పాదయాత్రకు ప్రజా మద్దతు లభించింది. మంగళవారం విజయవాడ ధర్నా చౌక్ వద్ద జరుగు బహిరంగ సభకు ప్రజలందరూ హాజరుకావాలని పోరుకేక ఆహ్వానం పలుకుతూ ముందుకు సాగింది. ఉదయం 10 గంటలకు జరిగే బహిరంగసభకు సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. మంగళవారం ముగింపు కాబోతున్న మహాపాదయాత్రకు మొదటి నుండి దారి పొడవునా అనేకమంది సంఘీభావం తెలుపుతూ... ఆహ్వానం పలుకుతున్నారు. పోలవరం నిర్వాసితుల సమస్యలపై కేంద్ర, రాష్ట్ర పాలకులు సానుకూలంగా స్పందించకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరిస్తూ పోలవరం పోరుకేక హెచ్చరించింది. అలుపు లేకుండా గన్నవరం రహదారులపై ఆట, పాటలతో పోరుకేక డిమాండ్లను తెలిపారు. గన్నవరంలో జరిగిన బహిరంగ సభలో వక్తలు ప్రసంగం ఉత్తేజాన్నిచ్చింది. అడవి బిడ్డల పోరు'పాదాలతో దారి పొడవునా రేలా నృత్యాలు చేస్తూ... గన్నవరం రోడ్లపై గర్జించారు. వాటికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నాయి. తమకు, తమ కుటుంబాలకు ఇప్పటి వరకూ జరిగిన అన్యాయంపై 'పోలవరం పోరుకేక మహా పాదయాత్ర' ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను నిర్వాసిత యువత ప్రశ్నిస్తోంది. దండుకట్టి పోరాటానికి ముందుకు ఉరుకుతోంది. పోలవరం జాతీయ ప్రాజెక్టు అయినా ఆర్ అండ్ ఆర్‌కు నిధులు ఇవ్వడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైంది. ప్రాజెక్టు నిర్మాణం కోసం భూములు, ఇళ్లను త్యాగం చేస్తున్న నిర్వాసితులకు అండగా నిలుస్తానని ప్రతిపక్ష నేతగా పాదయాత్ర సందర్భంగా వైఎస్.జగన్మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు గడిచినా ఏ ఒక్క హామీనీ నెరవేర్చలేదు. గతేడాది వచ్చిన వరదల సమయంలో బాధితులకు కేవలం రూ.2వేల నగదు, నాలుగు రకాల కూరగాయలు ఇచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకుంది. ఈ నేపథ్యంలో నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోరుతూ పోలవరం పోరుకేక మహా పాదయాత్ర గింది. గత 14రోజులుగా సుమారు వందలకిలోమీటర్లుకుపైగా దూరం నడిచి రాష్ట్ర రాజధానికి తరలివస్తున్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే గిరిజనులకు జరిగే నష్టాన్ని ఆనాడే వివరించారు. గత వరదలకు ఇళ్లు నేలమట్టమయ్యాయి. దీంతో వారి న్యాయమైన హక్కుల కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు పోలవరం పోరుకేక మహా పాదయాత్ర వేదికైంది. గత వరదలు నాటి దుర్భర పరిస్థితులు మా కళ్లముందు కదులుతూనే ఉన్నాయి. ప్రభుత్వం నుంచి కనీసం వరద సాయం కూడా అందలేదు. పోరుకేక మహా పాదయాత్ర ద్వారా ప్రభుత్వంపై నిరసన తెలిపేందుకు నేను సైతం అంటూ పాదయాత్రకు కదిలి వచ్చామని నిర్వాసిత బాధితులు తెలిపారు.

## వారాహి యాత్ర విజయవంతం

(మొదటిపేజీ తరువాయి)

అధికార పార్టీ తట్టుకోవడం లేదన్నారు. అందుకే పవన్‌పై వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని మండిపడ్డారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. వారాహి యాత్ర చరిత్రలోనే అద్భుతమైన యాత్ర అని పేర్కొన్నారు. జనసేనతో కలిసి నడవాలని ప్రజల్లో స్పష్టత కనపడుతోందన్నారు. యాత్ర ద్వారా పవన్ కళ్యాణ్ అన్ని వర్గాల ప్రజలతో మాట్లాడి సమాచారం సేకరించారని తెలిపారు. రాబోయే రోజుల్లో ఏమి చేసేది స్పష్టంగా ప్రజలకు వివరించారన్నారు. సంస్కారం లేని మనుషులు పాలన చేస్తే రాష్ట్రం ఇలానే ఉంటుందని విమర్శించారు. మీలోనే స్పందన లేనప్పుడు స్పందన కార్యక్రమాలు ఎందుకు జగన్ రెడ్డి అని ప్రశ్నించారు. ప్రశ్నిస్తున్న ప్రజలపై, నాయకులపై వందల సంఖ్యలో కేసులు పెట్టి వేధిస్తున్నారని మండిపడ్డారు. పవన్ కళ్యాణ్‌పై వైసీపీలో ఇద్దరు, ముగ్గురు మాత్రమే ఎందుకు దూషణలకు దిగుతున్నారని ప్రశ్నించారు. వైఎస్సార్సీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ చేయాల్సిన అవశ్యకత ఉందన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు ద్వారా ప్రజల్లోకి పవన్ కళ్యాణ్ వెళ్తారని చెప్పారు. రెండో విడత వారాహి యాత్ర పశ్చిమ గోదావరిలోనే కొనసాగిస్తామని తెలిపారు. రెండో విడత యాత్ర త్వరలోనే ప్రకటిస్తామని నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.

# క్వాలిటీ సర్టిఫికేషన్ తప్పనిసరి

తాడేపల్లి, జూలై 3 (మనం న్యూస్): వైయస్సార్ సంపూర్ణ పోషణ, వైయస్సార్ సంపూర్ణ పోషణ ప్లస్ కింద ఇచ్చే టేక్ హోం రేషన్ సరుకులన్నీ అత్యంత నాణ్యంగా ఉండాలని సీఎం జగన్ ఆదేశించారు. ఈ సరుకుల పంపిణీపై మంచి ఎస్ఓపీ పాటించాలని అధికారులకు ఆదేశించారు. క్వాలిటీ సర్టిఫికేషన్ తప్పనిసరిగా ఉండాలన్నారు. పంపిణీలో ఎలాంటి లోపాలు లేకుండా, అర్హులైన వారందరికీ అందేలా ఎస్ఓపీ పాటించాలని, దీనికి సంబంధించి అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుకోవాలన్నారు. వైయస్సార్ సంపూర్ణ పోషణ, వైయస్సార్ సంపూర్ణ పోషణ ప్లస్ స్కీం కింద గర్భవతులు, బాలింతలకు టేక్ హోం రేషన్.వైయస్సార్ సంపూర్ణ పోషణ కింద 2 కేజీల రాగిపిండి, కేజీ అటుకులు, పావు కిలో బెల్లం, పావుకిలో చిక్కి, పావుకిలో డ్రై ఫ్రూట్స్, 3 కేజీల బియ్యం, కిలో కందిపప్పు, అరకిలో వంటనూనె, 25 కోడి గుడ్లు, 5 లీటర్ల పాలు. వైయస్సార్ సంపూర్ణ పోషణ ప్లస్ కింద 2 కేజీల రాగిపిండి, కేజీ అటుకులు, అరకిలో బెల్లం, అరకిలో చిక్కి, అరకిలో డ్రై ఫ్రూట్స్, 3 కేజీల బియ్యం, కిలో కందిపప్పు, అరకిలో వంటనూనె, 25 కోడిగుడ్లు, 5 లీటర్ల పాలు అందించనున్నారు. ఈ సందర్భంగా సీఎం వైయస్.జగన్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంపై బలమైన పర్యవేక్షణ చేయాలని అధికారులకు సీఎం ఆదేశ ఇచ్చారు. .సీఎం ఆదేశాల మేరకు



గ్రామంలో ఆరోగ్యం, పారిశుద్ధ్యం, పౌష్టికాహార రోజుగా నెలలో రెండుసార్లు పాటించేలా చర్యలు తీసుకున్నామని అధికారులు తెలిపారు. ప్రతి నెల మొదటి, మూడవ శుక్రవారాల్లో ఈ కార్యక్రమాలు జరగాలన్న సీఎం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంతో దీన్ని అనుసంధానం చేయాలన్నారు. పిల్లల ఎదుగుదల, టీకాలు, పౌష్టికాహారం, చక్కటి ఆరోగ్యపు అలవాట్లు తదితర వాటిపై ఈ కార్యక్రమం ద్వారా పర్యవేక్షణ చేయాలన్నారు. ఇందులో భాగంగా చికిత్సకు అవసరమైన వారిని రిఫరెల్ చేసే కార్యక్రమాన్ని చేపట్టాలన్న సీఎం. ఫ్యామిలీ డాక్టర్‌తో పాటు అంగన్ వాడీల సూపర్‌వైజర్ కూడా ఉండి.. ఈ కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలన్నారు. విద్యార్థులకు ఇచ్చే పాఠ్యప్రణాళికపైనా కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సిఎం అన్నారు. ఇంగ్లిషు భాషపై పునాదులు పిల్లలకు అదే దశలో ఏర్పాటు కావాలన్నారు. పదాలు పలికేతీరు, ఫొనిటెక్స్ తదితర అంశాలపై శ్రద్ధపెట్టాలన్నారు.అంగన్‌వాడీ టీచర్ల డివైజ్‌లో స్పోకెన్ ఇంగ్లిషుకు సంబంధించి పాఠ్యాంశాలను లోడ్ చేయడం ద్వారా వివిధ పదాలను ఎలా ఉచ్ఛరించాలన్న దానిపై తగిన శిక్షణ పిల్లలకు ఇచ్చినట్టు అవుతుందన్నారు. పిల్లలకు 19 వస్తువులతో కిట్లు ఇస్తున్నామని అధికారులు అన్నారు. సచివాలయల్లోని సిబ్బంది ప్రతి అంగన్ వాడీ సెంటర్‌ను పరిశీలించి ఎక్కడెక్కడ మరమ్మతులు చేయాలన్న దానిపై పూర్తిగా వివరాలు సేకరించారని అధికారులు తెలిపారు. తరగతి గదులు, టాయిలెట్లు, రక్షిత తాగునీరు, ఫర్నిచర్ ఇలా అన్నిరకాలుగా కనీస సదుపాయాలతో అంగన్‌వాడీలను అభివృద్ధి చేయాలని జగన్ అన్నారు. బాల్య వివాహాల నిరోధంలో కళ్యాణమస్తు, షాదీతోఫా, అమ్మ ఒడి, విద్యాదీవెన, వసతి దీవెనలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఈ పథకాలు పొందాలంటే వధూవరులు తప్పనిసరిగా టెన్త్ చదవాలన్న నిబంధన కూడా పెట్టామన్నారు.దీనివల్ల బాగా చదువుకునేలా ఈ పథకాలు తగిన ప్రోత్సాహాన్ని కలిగిస్తాయన్నారు. బాల్య వివాహాలను అడ్డుకట్ట వేడయంలో ఎంత కీలకమనే విషయంపై చైతన్యం కలిగించాలన్నారు.

# అంబులెన్స్ సేవలు బలోపేతం

తాడేపల్లి, జూలై 3 (మనం న్యూస్): ప్రజల ప్రాణాల పరిరక్షణ కోసం జగన్ ప్రభుత్వం వైద్య రంగంలో విప్లవాత్మక సంస్కరణలు చేపట్టింది. 108 అంబులెన్స్ సేవలను మరింత బలోపేతం చేసేలా సీఎం జగన్ చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా 146 కొత్త అంబులెన్స్‌లను కొనుగోలు చేసింది. నూతనంగా 108 అంబు లెన్స్ వాహనాలను సీఎం జగన్ ప్రారంభించారు. 108 అంబులెన్స్ సేవలను మరింత బలోపేతం చేస్తూ... కొత్తగా 146 అంబులెన్స్‌లను క్యాంపు కార్యాలయం వద్ద లాంఛనంగా జెండా ఊపి ప్రారంభించారు. కొత్త 108 వాహనంలో వైద్య పరికరాలు, సౌకర్యాలను పరిశీలించిన ముఖ్యమంత్రి వాటి గురించి తెలుసుకున్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో నిర్వీర్యం అయిన 108 వ్యవస్థను బలోపేతం చేస్తూ 2020లోనే మండలానికి ఒక 108 అంబులెన్స్‌లను సమకూర్చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా అప్పట్లో రూ.96.50 కోట్లతో అధునాతన సౌకర్యాలతో 412 కొత్త అంబులెన్స్‌ల కొనుగోలు చేసి, అప్పటికే ఉన్న వాటికి మరమ్మతులు చేసి 748 అంబులెన్స్‌లతో సేవలను విస్తరించారు. గత అక్టోబర్లో రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల ప్రజల కోసం రూ. 4.76 కోట్లతో ప్రత్యేకంగా 20 అదనపు అంబులెన్సులు కొనుగోలు చేశారు. దీంతో రాష్ట్రంలో అంబులెన్సుల సంఖ్య 768కి చేరింది. ఎక్కువకాలం ప్రయాణించి దెబ్బతిన్నస్థితిలో ఉన్నవాటి స్థానంలో కొత్త అంబులెన్సులను ప్రవేశపెట్టడం కోసం తాజాగా రూ.34.79 కోట్లతో 146 అంబులెన్సును ప్రభుత్వం కొనుగోలు చేసింది. మరోవైపు 108 సేవల కోసం ఏటా ప్రభుత్వం రూ.188.56 కోట్లు ఖర్చు చేస్తోంది. ప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితంగా గత టీడీపీ ప్రభుత్వంతో పోలిస్తే ప్రస్తుతం సేవలు ఎంతో మెరుగుపడ్డాయి. అప్పట్లో 1.19 లక్షల మందికి ఒక అంబులెన్స్ ఉండగా ప్రస్తుతం 74,609 మంది



జనాభాకు ఒక అంబులెన్స్ ఉంది.

### సేవలు వినియోగించుకున్న 33,35,670 మంది

ప్రస్తుతం రాష్ట్రంలో 108 అంబులెన్సు రోజుకు 3,089 కేసులకు అటెండ్ అవుతున్నాయి. ఇలా 2020 జూలై నుంచి ఇప్పటి వరకు 33,35,670 ఎమర్జెన్సీ కేసుల్లో అంబులెన్స్‌ల సేవలందించాయి. సేవలు వినియోగించుకున్నవారిలో అత్యధికంగా 23శాతం మంది మహిళలే. అనంతరం 12శాతం మంది కిడ్నీ సంబంధిత సమస్యలున్నవారు, 11శాతం మంది రోడ్డు, ఇతర ప్రమాదాల బాధితులు ఉన్నారు.

కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి కె వి ఉషాశ్రీచరణ్, రహదారులు, భవనాలశాఖ మంత్రి దాడిశెట్టి రామలింగేశ్వరరావు(రాజా), ఎంపీ నందిగాం సురేష్, వైద్య ఆరోగ్యశాఖ స్పెషల్ సీఎస్ ఎంటి.కృష్ణబాబు, పలువురు ఇతర ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మహిళలకు రక్షణ ఏదీ

(మొదటిపేజీ తరువాయి)

అనిల్ గార్డెన్స్‌లో 'మహాశక్తితో లోకేష్' పేరిట మహిళలు, యువతులతో లోకేష్ ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వంలో మహిళలపై జరుగుతున్న అరాచకాలపై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ అమ్మని మించిన దైవం లేదని, మహిళలకు అవకాశాలు కల్పిస్తే, ప్రపంచాన్ని జయించగలరన్నారు. ఎన్టీఆర్ మహిళల కోసం యూనివర్శిటీ ఏర్పాటు చేశారని, ఆస్థిలో సగభాగం హక్కు కల్పించారని లోకేష్ అన్నారు. చంద్రబాబు మహిళల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకువచ్చారని, బాబు సీఎంగా ఉన్నంత కాలం మహిళలు, యువతుల వైపు చూడాలన్నా భయపడేవారన్నారు. నకు చెల్లెలు లేదనే లోటు ఉండేదని, అమ్మ నన్ను క్రమశిక్షణతో పెంచారని, మహిళలని గౌరవించాలనే మనస్సు ప్రతి ఒక్కరికీ ఉండాలన్నారని లోకేష్ తెలిపారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యువత ఎక్కువగా నష్టపోయారన్నారు. పరిశ్రమలు, ఉద్యోగాలు లేవు, శాంతి భద్రతలు లేవన్నారు. రాష్ట్రంలో గంటకు ఇద్దరిపై దాడులు, అత్యాచారాలు జరుగుతున్నాయని, ఇక మహిళా మంత్రులు అయితే మహిళలను కించపరిచేలా మాట్లాడుతున్నారని విమర్శించారు. రోజా ఒక అంశంలో తనకు చీరా, గాజులు పంపిస్తామన్నారని, చీరా, గాజులు ధరించే వారి పట్ల అంత చిన్న చూపా? అని ప్రశ్నించారు. సీఎం సొంత నియోజకవర్గంలో దళిత మహిళని చంపేస్తే చర్యలు లేవని ఆరోపించారు. అంగన్ వాడీ నుంచి పీజీ వరకు మహిళలను గౌరవించాలనే బాధ్యత పెంపొందేలా చర్యలు తీసుకుంటా మని లోకేష్ స్పష్టం చేశారు. చంద్రబాబు హయాంలో అందరికీ ఒక్కటే చట్టం అమలయ్యేదని, జగన్ ప్రభుత్వంలో కొందరికి చట్టాలు చుట్టాలవుతున్నాయని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం కొన్ని వీధి కుక్కలను తయారు చేసిందని అన్నారు. అసభ్యకరంగా పోస్టింగ్‌లు పెట్టే వారెవ్వరినీ వదలమని హెచ్చరించారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడుని అవమానిస్తున్నారని మండిపడ్డారు. శాసనసభ సాక్షిగా తన తల్లిని అవమానించారని, ఆమె బయటకు రారని, ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారని చెప్పారు. ఈ రోజుకూ వైసీపీ నేతలు అవమానిస్తూ ఉంటారని, ఇది ఎంత వరకు న్యాయమో ఏపీలో మహిళలందరూ ఆలోచించాలన్నారు. తన తల్లి పడే బాధ మరే తల్లి పడకూడదని అన్నారు. శాసనసభలో చంద్రబాబుని అవమానిస్తే.. సీఎం జగన్ ప్రోత్సహిస్తున్నారని లోకేష్ దుయ్యబట్టారు.

# మేమంతా గర్వపడుతున్నాం

- మీ అనుభవాన్ని మన రాష్ట్రానికి ఉపయోగించండి
- ఇక్కడ అన్ని రంగాల్లో అభివృద్ధికి శ్రీకారం
- డాలస్ నాటా తెలుగు మహా సభల్లో సీఎం జగన్ సందేశం

అమరావతి, జూలై 3 (మనం న్యూస్): వేరే దేశంలో ఉన్నా, ఇంత మంది తెలుగువారు.. గొప్పవైన మన సంస్కృతి, సాంప్రదాయాల్ని కాపాడుకుంటూ చక్కటి ఐకమత్యాన్ని చాటటం ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందని సీఎం జగన్ అన్నారు. మిమ్మల్ని అందరినీ ఒక్కసారి తల్చుకుంటే.. అక్కడ పెద్ద, పెద్ద కంపెనీలలో సీఈఓలగానూ, ఐటీ నిపుణులుగానూ, నాసా వంటి సంస్థల్లో కూడా సైంటిస్టులగానూ, అనేక విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్లుగా, అమెరికా ప్రభుత్వంలో కూడా ఉద్యోగులుగా, అక్కడ బిజినెస్‌మెన్‌గా, మంచి డాక్టర్లుగా... రాణిస్తున్న తీరుకు మిమ్మల్ని చూసి మేమంతా ఇక్కడ గర్వపడుతున్నానని అన్నారు. అమెరికాలోని డాలస్‌లో జరుగుతున్న నాటా తెలుగు మహా సభలనుద్దేశించి ముఖ్యమంత్రి వైయస్.జగన్ తన సందేశం ఇచ్చారు. ముఖ్యమంత్రి సందేశాన్ని నాటా సభల్లో ప్రదర్శించారు. నాటా కార్యవర్గానికి మరీ ముఖ్యంగా శ్రీధర్, అనిల్, ప్రేమసాగర్‌తో పాటు అందరికీ నా బెస్ట్ విషెష్ అని ప్రకటించారు. ఆకాశమే హద్దుగా.. ఆకాశాన్ని దాటి వెళ్లాలన్న కోరికతో ఉన్న వారు ఎదగాలంటే, అందుకు వారికి కావాల్సిన సదుపాయాలు కల్పించాలన్న తపనతో ఈ నాలుగు సంవత్సరాల కాలంలో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తేగలిగాం. స్కూళ్లలో ఉన్న మౌలికసదుపాయాల రూపురేఖలన్నీ మారుస్తున్నాం అని విద్‌ఆయరంగ పరంగా చేపట్టిన సంస్కరణలను వివరించారు. పౌర సేవల్ని ఇంటింటికీ డోర్ డెలివరీ చేస్తున్నాడు. పెన్షన్, రేషన్... అన్నీ మన ఇంటి ముంగటికే వచ్చే గొప్ప వాతావరణం మన రాష్ట్రంలో కనిపిస్తుంది. ఇవాళ ప్రతి గ్రామంలోనూ ఒక రైతు భరోసా కేంద్రం కనిపిస్తోంది. పంట విత్తనం నుంచి పంట అమ్మకం వరకూ ప్రతి రైతును చేయిపట్టుకుని నడిపిస్తున్న గొప్ప వ్యవస్థ మన గ్రామంలోనే కనిపిస్తుందన్నారు. ఇంకా నాలుగు అడుగులు వేస్తే మన గ్రామంలోనే విలేజ్ క్లినిక్‌లు కనిపిస్తాయి. మొట్టమొదటిసారిగా ప్రివెంటివ్ కేర్ మీద ఇంత ధ్యాస పెట్టిన పరిస్థితి బహుశా ఎప్పుడూ చూసి ఉండరు. గ్రామంలోనూ ఒక విలేజ్ క్లినిక్.. దానికి అనుసంధానంగా ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను తీసుకునివచ్చాం. ఎప్పుడూ చూడని విధంగా టెర్షిరీ కేర్‌లో 17కొత్త మెడికల్ కాలేజీలు తీసుకొచ్చాం. ప్రపంచంలోకి వెళ్ళేందుకు కావాల్సిన ఇంగ్లీష్ భాష పునాదిని మనం గట్టి పరుస్తున్నాం. మొట్టమొదటసారిగా రాష్ట్రంలో రూరల్ ఎకానమీ సస్టైనబులిటీని ఒక్కసారి గమనించిన్లటైతే... ప్రతి ఒక్కరూ కూడా కన్జ్యూమెన్స్ అయిపోయే పరిస్థితుల్లోకి వెళ్లిపోతే... రేపు పొద్దున ఎవరూ ఉత్పత్తిదారులగా ఎవరూ ఉండని పరిస్థితి కనిపిస్తుంది. దీనివల్ల ఆహార ధాన్యాల కొరత ఏర్పడుతుంది. అలా జరిగితే మనం ఆహార ధాన్యాలను బయట దేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తుంది. అలాంటి పరిస్థితికి అడ్డుకట్ట వేయాలంటే రూరల్ ఎకానమీ బలపడాలి. మొట్టమొదటిసారిగా మన రాష్ట్రంలోనే ఆర్బీకేల ద్వారా గ్రామస్థాయిలో పడింది.ఇవన్నీ గమనిస్తే... రాబోయే రోజుల్లో అన్‌లిమిటెడ్ బ్యాండ్ విడ్త్‌తో ఇంటర్నెట్ కనెక్టివిటీ ప్రతి గ్రామంలోకి వస్తుంది. 75 సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో మనకు 6 పోర్టులు నాలుగు లొకేషన్స్‌లో ఉంటే... ఇప్పుడు మరో 4 పోర్టులు వేగంగా నిర్మాణం అవుతున్నాయి. 10 పిషింగ్ హార్బర్ల నిర్మాణమూ వేగంగా జరుగుతుంది. తీరప్రాంతంలో ప్రతి 50 కిలోమీటర్లకూ ఒక పోర్ట్ లేదా ఫిషింగ్ హార్బర్‌లో ఏదో ఒక నిర్మాణం జరుగుతుంది. ఇప్పటికే కర్నూలులో విమానాశ్రయం ప్రారంభమయింది. విశాఖపట్టణం, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి కూడా శంకుస్థాపన చేసుకున్నాం. దేశంలో 11 ఇండస్ట్రియల్ కారిడార్లు పనులు జరుగుతుంటే..అందులో 3 ఇండస్ట్రియల్ కారిడార్లు పనులు మన రాష్ట్రంలో జరుగుతున్నాయి. రాష్ట్రం ఇవాళ టాప్ 4,5 స్థానాల్లో కనిపిస్తుంది. ఇవాళ మన గడ్డ మీద మనందరి ప్రభుతం విద్య, వైద్యం, వ్యవసాయం, ఇళ్ళ నిర్మాణం, రాబోయే తరం పిల్లల అభివృద్ధి, మహిళా సంక్షేమం, వంటి విషయాల్లో పురోగతి చేపట్టాం. ఎన్నో సంవత్సరాల ఎక్స్‌పీరియన్స్, ఎక్స్‌పోజర్ మీకు ఉంది. ఆంధ్రరాష్ట్రానికి మీరు ఏ రకంగా ఉపయోగపడగలిగితే ఆ రకంగా ఉపయోపడండి. ఆర్థికంగా అన్న మాటలు కాస్తా కూస్తో... ఉపయోగకరంగా ఉంటాయి కానీ దాన్ని పక్కనపెడితే.. అంతకంటే ఎక్కువగా మీ అనుభవం అవసరం. ఇప్పటికే అభివృద్ధి చెందినవరల్డ్‌లో మీరు ఇన్నేళ్లు అక్కడ ఉన్నారు కాబట్టి మీ అనుభవం మనకు ఎంతగానో ఉపయోగపడుతుంది. అవన్నీ కూడా మీరు ఇంకా ఎక్కువగా ఆంధ్రరాష్ట్రం మీద, మన గ్రామాల మీద ధ్యాస పెట్టగలిగితే మన రాష్ట్రానికి ఉపయోగపడతాయన్నారు సీఎం జగన్.

# వైద్య ఆరోగ్యం, గ్రామీణ వ్యర్థాల నిర్మూలన

(మొదటిపేజీ తరువాయి)

వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ జె.నివాస్, సియం స్పెషల్ సెక్రటరి హెల్తు డా.హరికృష్ణ,ఆరోగ్య శ్రీ సీఈఓ హరీంద్ర ప్రసాద్,ఎపి వైద్య విధాన పరిషత్ కమీషనర్ డా.ఎస్.వెంకటేశ్వర్,డియంఇ డా.డివిస్వీఎల్ నరసింహం, ప్రజా రోగ్యశాఖ డైరెక్టర్ డా.వి.రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. మరోవైపు గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో ఘణ,ద్రవ, పారిశ్రామిక వ్యర్థాల నిర్వహణపై సిఎస్ సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో ఘణ,ద్రవ వ్యర్థాలు, పారిశ్రామిక వ్యర్థాల నిర్వహణపై సోమవారం విజయవాడలోని సిఎస్ క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ఇందుకు సంబంధించి రాష్ట్ర స్థాయిలో ఏర్పాటైన టాస్క్ ఫోర్స్ కమిటీ అధ్యక్షులు రాజ్యసభ ఎంపి ఎ.అయోధ్య రామిరెడ్డి వర్చువల్ విధానంలో పాల్గొన్నారు.ఇంకా ఈ సమావేశంలో పిఆర్ అండ్ ఆర్డి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్,రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శి బి.శ్రీధర్,స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండి జె.వెంకట మురళి,ఏపిఐఐసి ఇడి వి.వివేక్,పిసిబి జాయింట్ చీఫ్ ఇన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీరామమూర్తి,ఎస్ఇ రాజశేఖర్, ఏపిఐఐసి సిజియం ఇందిర, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నీళ్లు, నిధులు, నియామకాల్లో సమాన వాటా

- 28న ఛలో ఢిల్లీకి బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి పిలుపు

విజయవాడ, జూలై 3 (మనం న్యూస్): నీళ్లు, నిధులు, నియామకాల్లో సమాన వాటా కోసం పోరాటం కోసం ఈనెల 28న ఛలో ఢిల్లీకి రాయలసీమ స్టీరింగ్ కమిటీ చైర్మన్ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్‌పై బైరెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. గతంలో కర్నూలు రాజధానిగా పెట్టి మళ్లీ హైదరాబాద్ తరలించారని... ఇప్పుడు ఈ సీఎం జగన్ న్యాయ రాజధాని పెడతామంటున్నారన్నారు. ఇంతకంటే అన్యాయం మరొకటి లేదని మండిపడ్డారు. రాయలసీమ నాయకులు తమ ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేశారన్నారు. తమ దగ్గర ఉన్న ఖనిజ సంపద మరెక్కడా లేదని.. ఐరన్ ఓర్, బరైటీస్, మైనింగ్ కొల్లగొట్టుకుపోతున్నారని విమర్శించారు. రాయలసీమ అంటే పెట్టుబడులు పెట్టే వారు రావడం లేదన్నారు. సినిమాల్లో తమ ప్రాంతం వాళ్లను రౌడీలు, కబ్జా కోరులుగా చూపించి సొమ్ము చేసుకుంటున్నారని మండిపడ్డారు. రాయలసీమ విషయంలో కేంద్రం, రాష్ట్రం కళ్లు తెరవాలని హితవుపలికారు. జగన్మోహన్ రెడ్డి స్పందించి మోడీపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. ఒక్క ఛాన్స్ అని ఓటు వేయించుకున్న జగన్మోహన్ రెడ్డి రాయలసీమకు ఏమీ చేయలేదని విమర్శించారు. 'మా ప్రాంతానికి మీరు ఏం చేశారో చెప్పాలని జగన్‌ను అడుగుతున్నా. మాకు అత్యంత అన్యాయం జగన్ సీఎం అయ్యాకే జరిగింది. అప్పర్ భద్ర ప్రాజెక్టు 26వేల కోట్లతో కడుతున్నారు. కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాలకు నీరు వచ్చే పరిస్థితి ఉండదు. అప్పర్ భద్ర వల్ల రాయలసీమ నాశనం అవుతుందని జగన్ కేంద్రానికి ఎందుకు చెప్పలేదు. ఎందుకూ పనికి రాని కేబుల్ బ్రిడ్జి ఎందుకు... సెల్ఫీలు దిగడానికా. సీఎంకు లేఖలు రాసినా పట్టించుకోరు,



వినిపించుకోరు. జగన్ చెవిలో సీసం పోసుకున్నారు కాబట్టి సేవ్ రాయలసీమ పేరుతో పోరాటం చేస్తాం. మా రాయలసీమ హక్కుల కోసం జులై 28న ఛలో ఢిల్లీకి పిలుపునిచ్చాం' అని ఆయన వెల్లడించారు.

# తిరుమలలో శాస్త్రోక్తంగా జీయంగార్ల చాతుర్మాస దీక్ష సంకల్పం

తిరుమల, జూలై 3, మనం న్యూస్: తిరుమల శ్రీవారి ఆలయంలో సోమవారం తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయంగారి నేతృత్వంలో చాతుర్మాస దీక్ష సంకల్పం ప్రారంభమైంది. అంతకుముందు పెద్దజీయర్ స్వామి మఠంలో కలశ స్థాపన, కలశ పూజ, విష్వక్సేనారాధన, మేదినిపూజ, మృత్సంగ్రహణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. తరువాత సేకరించిన పుట్ట మన్నుకు ప్రత్యేక పూజలు నిర్వహించి చాతుర్మాస సంకల్పం స్వీకరించారు. అనంతరం శ్రీ పెద్దజీయర్ స్వామి తిరుమల బేడి ఆంజనేయస్వామివారి ఆలయం పక్కనగల జీయంగారి మఠం వద్ద నుండి శ్రీ చిన్నజీయర్ స్వామి మరియు ఇతర శిష్యబృందంతో శ్రీవారి ఆలయానికి ఊరేగింపుగా బయల్దేరారు. తిరుమల క్షేత్ర సంప్రదాయాన్ని పాటిస్తూ స్వామి పుష్కరిణి, శ్రీ వరాహస్వామివారిని దర్శించుకున్నారు. అక్కడినుంచి మంగళవాయిద్యాలతో శ్రీవారి ఆలయానికి విచ్చేశారు. శ్రీవారి ఆలయ మహద్వారం వద్ద టిటిడి ఈవో ఎవి.ధర్మారెడ్డి సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. జీయంగార్లు శ్రీవారిని దర్శించుకున్న తరువాత శ్రీ పెద్దజీయంగారికి మేల్చాట్ వస్త్రాన్ని, శ్రీ చిన్న జీయంగారికి నూలుచాట్ వస్త్రాన్ని బహూకరించారు. అనంతరం





శ్రీపెద్దజీయర్ మఠంలో పెద్దజీయర్స్వామి, చిన్నజీయర్స్వామి కలిసి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, విజిఓ బాల్ రెడ్డి, పేష్కర్ శ్రీహరిలను శాలువతో సన్మానించారు.

## యోగా గురువుకి సన్మానం



శ్రీకాళహస్తి, జూలై 3, మనం న్యూస్: గురు పౌర్ణమి సందర్భంగా శ్రీకాళహస్తి శ్రీ సుఖ బ్రహ్మ ఆశ్రమంలోని యోగ శిక్షణ శిబిరంలో యోగా గురువు మార్కండేయులుని యోగ విద్యార్థిని విద్యార్థులు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి పాదాభివందనాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా యోగ విద్యార్థులు మాట్లాడుతూ గత కొద్ది సంవత్సరాలుగా ఎన్నో వందల మందికి ప్రతినిత్యం ఉచితంగా యోగ శిక్షణ ఇస్తున్న గురువుగారికి గురు పౌర్ణమి సందర్భంగా వారి ఆశీర్వాదం పొందామన్నారు.తల్లి తండ్రి తరువాత స్థానం గురువు దేనని ప్రతి ఒక్కరు గురువుల పట్ల విధేయత కలిగి ఉండాలన్నారు.

## పిహెచ్‌సి ఆధ్వర్యంలో కుష్ఠు వ్యాది నిర్మూలనపై అవగాహన




రామకుప్పం, జూలై 03, మనం న్యూస్ : రామకుప్పం మండలం విజలాపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్ అల్తాప్ హుస్సేన్ ఆధ్వర్యంలో సోమవారం ఆణిగానూరు గ్రామంలో కుష్ఠు వ్యాది నిర్మూలనపై వైద్యసిబ్బంది పాఠశాల విద్యార్థులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ సాధియా మరియు వైద్యాధికారి బాలు మాట్లాడతూ స్పర్శలేని మచ్చలు ముఖంపై చెవులు ఎదవీపుమీద నొప్పిలేని బుడిపేలు ఉంటే వెంటనే వైద్య సిబ్బందికి తెలియజేయాలన్నారు కుష్ఠు వ్యాదిని ఎం. డి. టి (మందు బిళ్ళలు ) ద్వారా పూర్తిగా నయం చేయవచ్చాన్నారు కుష్ఠు వ్యాది మైక్రో బాక్టీరియా లెప్రసీ ద్వారా వస్తుందన్నారు తుమ్మడం దగ్గడంవల్లా గాలు ద్వారా వ్యాప్తి చెందుతున్నారన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ షాదియా, హెచ్. ఏ బాలు, ఏ. ఎన్. ఎం గ్లోరీ, ఆషాలు నీలమ్మ సరస్వతి, ప్రేమ ప్రధానోపాధ్యాయులు ఇంద్రప్రకాష్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు

## మరగధాంబిక ఆలయంలో శాఖంబరి ఉత్సవాలు





కాణిపాకం, జూలై 03, మనం న్యూస్: శ్రీ స్వామివారి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీ మరగధాంబిక మణికంఠేశ్వర స్వామి వారి దేవస్థానం నందు ఈరోజు ఆషాడ పౌర్ణమి సందర్భంగా మరగధాంబికా దేవి మరియు దుర్గాదేవి అమ్మవార్లకు అత్యంత వైభవంగా శాకాంబరి దేవి అలంకరణలు నిర్వహించడం జరిగింది, స్వామి వారి ఆలయం నందు వివిధ రకాల కూరగాయలు, పండ్లు, కరేపాకు, మొక్కజొన్నతో అత్యంత వైభవంగా అలంకరణలు నిర్వహిం చడం జరిగింది, ఈ కార్యక్రమంలో భాగంగా స్వామివారు అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ బాబు , వీరితోపాటు దేవస్థానం చైర్మన్ మోహన్ రెడ్డి , మరియు ఈ.వో వెంకటేశు , స్థానిక సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి గారు, ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్ రంగస్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాబు, సురేష్, స్థానిక నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గో సంరక్షణ ట్రస్ట్‌కు, నిత్యా అన్నదానానికి విరాళాలు



కాణిపాకం, జూలై 03, మనం న్యూస్: శ్రీ స్వామి వారి దేవస్థానం గో సంరక్షణ ట్రస్ట్‌కి విరాళం -2,01,266/- రూపాయలు, శాశ్వత నిత్య అన్నదానానికి విరాళం - 1,00,662/- రూపాయలు, మొత్తం - 3,01,928/-దాత - శ్రీ వి.రాజేష్ బాబు , వారి కుటుంబ సభ్యులు, ఒంగోలు వాస్తవ్యులు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్ర బాబు, ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ రంగస్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్ సురేష్, తదితరులు ఉన్నారు.

# ఎస్ఐను సస్పెండ్ చేసి ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి

- అఖిలపక్ష పార్టీలు ప్రజాసంఘాల డిమాండ్

తిరుపతి, జూలై 03, మనం న్యూస్: బుధవారం నుండి నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు రామకుప్పం ఎస్ఐ మీద చర్యలు తీసుకోవాలని రిలే నిరాహార దీక్ష.అన్ని రాజకీయ పార్టీలు దళిత సంఘాల మద్దతుకుప్పం జూలై 3 మనం న్యూస్ గత 24 రోజుల నుండి రామకుప్పం ఎస్ఐ గారి మీద చర్యలు తీసుకోవాలని ఎన్నో రకాల నిరసనలకు పూనుకున్నప్పటికీ ఉమాదేవి జయశంకర్ వారి కుటుంబానికి న్యాయం జరగలేదని నియోజకవర్గంలో ఉన్న దళిత బహుజనులు మరియు అన్ని రాజకీయ పార్టీలు కలిపి పెద్ద ఎత్తున నిరసన తెలియజేయాలని వివిధ రకాలుగా ఈరోజు కుప్పం పట్టణంలోని ఏపీ ఎన్జీవో హోమ్‌లో అఖిలపక్ష పార్టీల రాజకీయ నాయకుల రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఐదు గంటల నుండి సుమారు మూడు గంటలసేపు చర్చించడం జరిగింది చర్చించిన అనంతరం బుధవారం నుండి కుప్పం పట్టణంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు రిలే నిరాహార దీక్ష చేయాలని అఖిలపక్ష పార్టీలు ప్రజా సంఘాలు నిర్ణయించడం జరిగింది అనంతరం పార్టీల పరంగా అందరి అభిప్రాయాలు మరియు ప్రజా సంఘాల అభిప్రాయాలు రామకుప్పం ఎస్ఐ మీద ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేస్తూ అతన్ని సర్వీస్ నుండి రిమూవ్ చేయాలని ముక్తకంఠంతో తెలియజేశారు ఈ కార్యక్రమంలో.. అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి ఫస్ట్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మునస్వామి, తెలుగుదేశం పార్టీ నుండి మాజీ ఎంపీపీ వెంకటేష్, మాజీ జెడ్పిటిసి రాజ్ కుమార్, జనసేన పార్టీ నుండి నరేష్, బిజెపి పార్టీ నుండి రాఘవేంద్ర, కాంగ్రెస్ పార్టీ నుండి కేశవరాజు సోషల్ మీడియా ద్వారా మద్దతునిస్తూ అండగా నిలుస్తామన్నారు అనంతరం ఎమోర్పిఎస్ ,బాస్ మాల మహానాడు, ఆల్ ఇండియా బంజర సేవా సంఘం, విసికే పార్టీ, మహాజన సోషలిస్ట్ పార్టీ ప్రజలు ప్రజాస్వామ్యవాదులు పాల్గొన్నారు.



# స్పందన సమస్యలపై సానుకూలంగా వ్యవహరించండి

- కమిషనర్ హరిత

తిరుపతి కార్పొరేషన్, జూలై 3, మనం న్యూస్ : తమ సమస్యలను పరిష్కరించండని స్పందనకు వస్తున్న ప్రజల పట్ల సానుకూలంగ వ్యవహరించాలని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరిత మునిసిపల్ అధికారులతో అన్నారు. డయల్ యువర్ కమిషనర్, స్పందన కార్యక్రమం సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగింది. డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి పోన్ ద్వారా డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ పిర్యాధు చేస్తూ కొత్తగా నిర్మించిన శ్రీనివాససేతు ప్లైఓవర్ క్రింద బిటి రోడ్లు వేయించాలని, అదేవిధంగా శ్రీనివాససేతు ప్లైఓవర్ పైన స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డులు పెట్టించాలని, కపిలతీర్థం ముందర కొత్తగా నిర్మిస్తున్న భవనానికి పబ్లిక్ టెండర్లు పిలిచేలా చర్యలు తీసుకోవాలని చెప్పడం జరిగింది. స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఎస్.కె.బాబు పోన్ ద్వారా పిర్యాధు చేస్తూ ఓల్ వెంకటేశ్వర థియోటర్ వద్ద నిర్మించే రైల్వే పుట్ ఓవర్ బ్రిడ్జ్ కు నగరపాలక సంస్థ చెల్లించాల్సిన మొత్తాన్ని వెంటనే రైల్వే వారికి చెల్లించి పనులు ప్రారంభమయ్యేటట్లు చూడాలన్నారు. అదేవిధంగా సోమవారం వచ్చిన పిర్యాధుల్లో పళని థియోటర్ వద్ద 10 రోజుల ముందు వేసిన నీటి పైప్ డ్యామేజ్ అయ్యి నీరు రోడ్డుపైకి వస్తున్నాయని, మారుతీనగర్లో పెద్ద కాలువపై స్లాబ్ వేయించాలని, బజారువీధిలో కాలువ శుభ్రం చేయించాలని, ఎన్జిఓ కాలనీ నుండి కపిలతీర్థం నగర వనంలోకి వెల్లేందుకు రోడ్డు దాటాలంటె వాహనాల వలన ఇబ్బందిగా వుందని ఆ ప్రాంతంలో సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేయించాలని, కొర్లగుంట రోడ్డు విస్తరణ కొరకు త్రవ్వేసిన గుంటలను పూడ్చాలని, లేపాక్షి హాస్పిటల్ వద్ద కాలువలు నిర్మించాలని, కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజి సమస్యలు గురించి పిర్యాధులు అందగా వాటిని పరిశీలించి, పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కమిషనర్ హరిత ఆదేశాలు జారీ చేసారు. డయల్ యువర్ కమిషనర్ కు 11, స్పందనకు 20 పిర్యాధులు, అర్జీలు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ సునీత, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, సెక్రటరీ రాధిక, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, రెవెన్యూ అధికారులు కె.ఎల్.వర్మ, సేతు మాధవ్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ హరికృష్ణ, డి.ఎఫ్.ఓ శ్రీనివాసరావు, మేనేజర్ చిట్టిబాబు, డిఈలు విజయకుమార్ రెడ్డి, రవీంద్ర రెడ్డి, దేవిక, గోమతి, సంజీవ్ కుమార్, మహేష్, ప్లానింగ్ అధికారులు శ్రీనివాసులు రెడ్డి, బాలసుబ్రమణ్యం తదితర అధికారులు పాల్గొన్నారు.



# రేపు ఉచిత ఆరోగ్య పరీక్షల శిబిరం

- ఉచిత ఆరోగ్య పరీక్షలు సద్వినియోగం చేసుకోండి
- సర్పంచ్ ముద్ది కుప్పం రూప రామమూర్తి

చంద్రగిరి, జూలై 3, మనం న్యూస్ : ఈనెల 5వ తేదీన ఉచిత ఆరోగ్య పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ ముద్దికుప్పం రూప రామ్మూర్తి అన్నారు. సోమవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో చంద్రగిరి పంచాయతీ లోని ఉచిత ఆరోగ్య పరీక్షలు పై క్షేత్రస్థాయి అధికారులు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లకు పంచాయతీ ఈవో మహేశ్వరయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఏర్పాటుచేసిన ఆరోగ్య పరీక్ష కేంద్రాలు ప్రజలకు అందుబాటులో చంద్రగిరి బాలుర హై స్కూల్, చంద్రగిరి బాలికల హై స్కూల్, పాతపేట అక్కగార్ల కాలనీలోని స్టార్ యూత్ అసోసియేషన్ గ్రౌండ్, శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయ ఆవరణము, స్థానిక కొత్తపేట బ్రాహ్మణ వీధి. జే ఆర్ కె ఆర్ యం ఎంపీపీ స్కూల్ (పట్నం అయ్యవారి స్కూల్), ప్రజలు ఉచిత ఆరోగ్య పరీక్షలు చేయించుకోనేవారు పై తెలిపిన కేంద్రాల్లో సంప్రదించాలని ఆమె కోరారు. ఇందులో భాగంగా ఆమె మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని తన సొంత నిధులతో ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం చాలా సంతోషమని అన్నారు.రూ2,950/లు విలువ చేసే 43 రకాల ఆరోగ్య పరీక్షలు, గ్రామపంచాయతీలోని ప్రజలకు ఉచితంగా నిర్వహిస్తున్నారు. ప్రతి ఒక్కరు సద్వియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, వార్డు నెంబర్ కోటి రెడ్డి, వైకాపా నాయకులు రామమూర్తి, కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, వీఆర్వోలు భాస్కర్ రెడ్డి, పురుషోత్తం, సచివాలయ సిబ్బంది. గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.



# అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించిన బీజేపీ నేతలు

శ్రీకాళహస్తి, జూలై 03, మనం న్యూస్ : శ్రీకాళహస్తి బిజెపి నాయకులు పట్టణంలోని రెండు మూడు వార్డులకు సంబంధించిన అంగన్వాడీ కేంద్రాలను సోమవారం పరిశీలించారు. చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండేలా పౌష్టికాహారం అందేలా ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్న చర్యలు మూలంగా చిన్నారులు పౌష్టికాహార లోపాలను అధిక మిస్తు న్నారన్నారని పట్టణ బిజెపి అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు అన్నా రు.శ్రీకాళహస్తి పట్టణం భాస్కర్ పేట, సజ్జ వారి తోట పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించి అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులను పలకరించి వారితో కలిసి ధ్యానం చేశారు. అంగన్వాడీ ఉపాధ్యాయులను కేంద్ర ప్రభుత్వం సహాయంతో అందిస్తున్న పౌష్టికాహారం వివరాలను అడిగి తెలుసుకుని అవి సక్రమంగా అందుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. రమేష్ బాబు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ చిన్నారులులో పౌష్టికాహార లోపాన్ని నియంత్రించి, ప్రతి బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండేలా అంగన్వాడీ కేంద్రాల్లో సమిష్ఠ ఆహార పథకాన్ని అమలు చేస్తున్నారని ప్రతి అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు పౌష్టికాహారం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కన్నా వెంకటేశ్వర్లు, కుందేటి గోపాల్, ఎల్ గోపాల్ అంగన్వాడీ టీచర్లు రోజా రమణి, ప్రమీల, ఆయా జ్యోతి పాల్గొన్నారు.



## వైభవంగా గురుపౌర్ణమి



రామసముద్రం, జులై 3, మనం న్యూస్ : అంగరంగ వైభవంగా పుష్ప పల్లకిపై ఊరేగిన షిరిడి సాయిబాబా రామ సముద్రం మండలంలో వెలసియున్న శ్రీషిరిడిసాయి బాబా ఆలయంలో స్వామి వారికి అర్చకులు, తిన్నిలిస్వామి అనిల్ స్వామి ఆధ్వర్యంలో ఆలయంలో స్వామివారికి అర్చనలు అ భిషేకంలు ఘనంగా నిర్వహించారు, ఆలయం ధర్మకర్త, లక్ష్మి పతి, స్వామి వారికి పలు రకాల పుష్పలతో అలంకరణ చేశారు భక్తులకు, అన్న దానం తీర్థ ప్రసాదలు అందజేశారు, స్వామి వారిని పుష్ప పల్లకిపై పురవీధులలో ఊరేగింపు చేశారు.ఈ కార్యక్రమాన్ని, రామచంద్ర, గంగాధర,మరియు భక్తులు పాల్గొన్నారు.

## ధ్రువ పత్రాలు గడువులోగా భీమా సంస్థకు సమర్పించాలి



తిరుపతిటౌన్,జూలై 3, మనం న్యూస్: వైయస్సార్ భీమా క్లైమ్ కొరకు అవసరమయ్యే ధ్రువపత్రాలను సకాలంలో నిర్దేశిత గడువులోపు సంబంధిత భీమా సంస్థ కు అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ఉదయం స్థానిక కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో వైఎస్సార్ భీమా క్లైమ్ లపై జిల్లా గ్రామ వార్డు సచివాలయం ఇంఛార్జి అధికారి సుశీల దేవి, డిఎల్డిఓ ఆది శేషారెడ్డి, డిసిహెచ్ఎస్ అధికారిణి మణి తదితర సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షిస్తూ మరణించిన వైయస్సార్ భీమా పాలసీదారుకు సంబంధించిన క్లైమ్ ధ్రువ పత్రాలు సకాలంలో నిర్దేశిత గడువు లోగా గ్రామ వార్డు సచివాలయం సంక్షేమ సహాయకులు ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని, డిఆర్డిఎ పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రమాద బీమా క్లైమ్ కొరకు సమర్పించే ఎఫ్ఐఆర్, పోస్ట్ మార్టం రిపోర్ట్ తదితర నివేదికలు సకాలంలో నిర్దేశిత గడువులోపు సదరు భీమా సంస్థకు పూర్తి స్థాయిలో అందించేలా ఉండాలని తెలిపారు. భీమా సంస్థ చెల్లింపులు సకాలంలో జరగాలని తెలిపారు.

## గో సంరక్షణకు లక్ష రూపాయలు విరాళం



కాణిపాకం, జూలై 3, మనం న్యూస్ : శ్రీ స్వామివారి దేవస్థానం గో సంరక్షణ ట్రస్ట్‌కి విరాళం - 1,01,116/- రూపాయలు, దాత - శ్రీ వెంకట లక్ష్మి నరసింహ స్వామి గారు, వారి కుటుంబ సభ్యులు, కోరుకొండ, తూర్పుగోదావరి వాస్తవ్యులు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసిన టెంపుల్ ఇన్స్పెక్టర్ బాబు, తదితరులు ఉన్నారు.

## సద్గురు శ్రీ యోగి నారాయణ స్వామిని దర్శించుకున్న బలిజలు



కుప్పం, జూలై 03, మనం న్యూస్ : కుప్పం మండలం సంభందించి సద్గురు శ్రీ యోగినారాయణ స్వామి ట్రస్ట్ అధ్యక్షుడు పెద్దలు ప్రభాకర్ నాయుడు ఆధ్వర్యంలో కుప్పం నియోజకవర్గ బలిజలు అందరూ కలిసి చిక్బల్లాపూర్ జిల్లా చింతామణి తాలూకా కైవరా గ్రామంలో వెలిసిన సద్గురు శ్రీ యోగి నారాయణ స్వామి మఠం పుణ్యక్షేత్రం దర్శించుకున్నారు.

# బడి ఈడు పిల్లలు బడిలో వుండేలా చూడాలి

- జిల్లా కలెక్టర్
- రీసర్వే పై మరో సారి మండల స్థాయిలో శిక్షణ పూర్తి చేయండి
- జేసి





తిరుపతిటౌన్, జూలై 03, మనం న్యూస్ : జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అందిన వినతులపై పరిష్కారం చూపాలని, అలసత్వం వహిస్తే సహించేది లేదని, పరిష్కరించిన వినతులు రీ ఓపెన్ కారాదని జిల్లా కలెక్టర్ కె వెంకటరమణారెడ్డి తెలిపారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్లో జిల్లా అధికారులతో సమావేశమై ప్రభుత్వ శాఖలకు అందిన వినతులు పరిష్కారంపై సమీక్ష నిర్వహిస్తూ పురోగతి చూపని మండల అధికారులను పంచాయతీ , సచివాలయ సిబ్బందిని వర్చువల్ విధానంలో సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్, జేసీ డి కె బాలాజీ పలు సూచనలు ఇచ్చారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక కార్యక్రమం జగనన్నకు చెబుదాం ప్రాధాన్యత ఇవ్వాలని మనం ఇచ్చే సమాధానం వల్ల , సరిగా పరిష్కరించని కారణంగా వినతులు రీ ఓపెన్ అవుతున్నాయని సంతృప్తి కరంగా లేని మండలాలుగా ఆర్ సి పురం, రేణిగుంట, వై వి పాలెం, చిన్న గొట్టిగల్లు వున్నాయని కచ్చితమైన సమాధానం అర్జీదారుకు అందించి ఫోటో అప్ లోడ్ చేయాలని అపుడే అర్జీదారు తిరిగి పిర్యాదు చేయరని అన్నారు.బడి ఈడు పిల్లలు బడిలో వుండేలా చూడాలని ప్రధానంగా 5, 7, 10 తరగతుల విద్యార్థులు తప్పనిసరి పై తరగతులకు వెళ్లేలా చూడాలని ఈ తరగతుల వారు ఒక్కరుకూడా బడి మానరాదు, తప్పనిసరి ఏ స్కూల్ లో చేరారో చూడాలి, దీనిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్వయంగా సమీక్ష నిర్వహిస్తున్నారని అన్నారు. నాడు - నేడు పనుల పురోగతి వుండాలని అన్నారు. ఎంఈఓలు డిజిటల్ అసిస్టెంట్స్ తో సమన్వయంతో డ్రాప్ అవుట్స్ లేకుండా చూడాలి అన్నారు. ఏఎన్ఎంల ఫీడ్ బ్యాక్ రిపోర్ట్ అందరూ పంపాలి అన్నారు. ఎన్సిడి, సిడి సర్వే వేగవంతం చేయాలని సూచించారు. హైపర్ టెన్షన్, డయాబెటిస్ పేషంట్ల వైద్య సేవలు పూర్తి చేయాలని అన్నారు. ఏరియా ఆసుపత్రిలో, పిహెచ్సిలలో సాధారణ ప్రసవాలు ఆశించినంత ఫలితాలు రాలని అన్నారు. నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వై ఎస్ ఆర్ హెల్త్ క్లినిక్స్ సంబంధించి రోజువారి స్టేజ్ పురోగతి వుండాలి, సెప్టెంబర్ 15 పూర్తి స్థాయిలో భవనాలు అప్పగించాలని ఆదేశాలు వున్నాయని ఆ మేరకు పూర్తి కావాలని అన్నారు. గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అందిన వినతులకు సంబంధించి మంజూరైన పనులను వేగవంతం చేయాలని అన్నారు. అలసత్వం వహిస్తే సహించేది లేదని అన్నారు. ఇచ్చిన లక్ష్యాల మేరకు స్టేజ్ కన్వర్షన్లు రోజువారి పురోగతి ఉండాలని అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వంలో మంజూరు అయిన పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. జేసి మాట్లాడుతూ రీ సర్వేపై , మ్యుటేషన్ పై గతవారం జిల్లా స్థాయి శిక్షణ ఇవ్వడం జరిగింది, మండల స్థాయిలో శిక్షణ పూర్తి చేయమన్నాం ఇంకా కొన్ని మండలాలు శిక్షణ ఇవ్వలేదు, రేపటి లోగా పూర్తి కావాలని అన్నారు. పూర్తి స్థాయి అవగాహన లేనికారణంతో ఆలస్యం జరుగుతున్నది అన్నారు. సురక్షలో అందిన మ్యుటేషన్ల పై దృష్టి పెట్టాలి అన్నారు. ఉపాధి హామీ పథకం పనులు నిర్దేశించిన మేరకు జిల్లాలో 80 శాతం మాత్రమే పురోగతి కనిపిస్తోంది, వంద శాతం జరగాలని అన్నారు. తొట్టంబేడు, డక్కిలి, చిన్నగొట్టిగళ్లు లలో పనులు తగ్గాయని అన్నారు. ఈ సమీక్షలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శ్రీనివాసులు, లీగల్ సెల్ శ్రీనివాస్, సిపిఓడి ఎల్ డి ఓ సుశీల దేవి, డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్ ,జిల్లా పంచాయతీ అధికారి శంకర నారాయణ, డిఇఓ శేఖర్, డిఎంహెచ్ ఓ శ్రీహరి, జిల్లా సురక్ష టాస్క్ ఫోర్స్ అధికారులు పాల్గొనగా వర్చువల్ విధానంలో డివిజన్ స్థాయి మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్పందన అర్జీల అలసత్వం లేకుండా సకాలంలో పరిష్కారం చూపాలి

- జిల్లా కలెక్టర్



తిరుపతి(కలెక్టరేట్), జూలై 03, మనం న్యూస్ : స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణీత కాల వ్యవధి లోపల ప్రజలు అందజేసిన సమస్యల అర్జీలకు అర్థవంతశీగా పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ లో నిర్వహించిన స్పందన కార్యక్రమశీలో జాయింట్ కలెక్టర్ డి.కె. బాలాజీ తో కలిసి స్పందన గ్రీవెన్స్ అర్జీలను స్వీకరించారు. వీరితో పాటు డి ఆర్ ఓ కోదండ రామిరెడ్డి, ఎస్ డి సి శ్రీనివాసులు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ శ్రీలేఖ జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. స్పందన ఆన్లైన్ నమోదుతో రసీదులు అందించారు. శాఖల వారీగా అర్జీల వివరాలు : రెవెన్యూ శాఖకు- 87, ఆర్.డబ్ల్యు.ఎస్ -1, ఎస్ సి కార్పొరేషన్-1, ఆర్. అండ్ బి -1, అటవీ శాఖ -1, ఆర్.ఐ. ఓ -2, మునిసిపల్ కార్పొరేషన్ - 3, డి.సి.హెచ్.ఎస్ -2, దేవాదాయ శాఖ -2, సర్వ శిక్ష అభియాన్ -1, ఎంపీడీవో-15, డిపిఓ -4, పోలీస్ శాఖ -3, సర్వే అండ్ లాండ్ రికా రడ్స్ - 6, టి.టి.డి -1, ఎస్.ఆర్. ఓ - 1, ఎస్.డి.సి -1, డ్వామా -7, డి.టి.సి - 1, డి.సి.ఓ-5, గురుకుల పాఠశాల -9, పి.డి.డి. ఆర్.డి.ఏ -4, హౌసింగ్ -4, డి.ఐ.పి.ఆర్. ఓ -1, డి.ఆర్.ఓ-2 , తుడా - 1 కలిపి మొత్తం 166 వినతులు రావడం జరిగిందని జిల్లా అధికారులు వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాల్సిందిగా స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతం చేయండి



ములకలచెరువు, జూలై 03, మనం న్యూస్: మండలంలో ప్రారంభమైన జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతం చేయాలని ఎంపీడీవో సురేంద్రనాథ్ సూచించారు. సోమవారం ఆయన మండలంలోని కన్నెమడుగు, ఎద్దుల వారి పల్లి సచివాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం గ్రామ సభ విషయాన్ని దండోరా ద్వారా ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రజల సమస్యలను గ్రామ సభ దృష్టికి తెచ్చి పరిష్కరించుకొనేలా వారిని చైతన్య పరచాలన్నారు. అదేవిధంగా మహిళా సంఘాలు, వాలంటీర్లు, ప్రజా ప్రతినిధులు తమ వంతు సహకారం అందించి గ్రామ సభలు జయప్రదమయ్యేలా చూడాలన్నారు. ఆయన వెంట సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## అమూల్ భూమి పూజకు స్వస్తి పలకాలి

- బిజెపి చేతిలో ముఖ్యమంత్రి కీలుబొమ్మ



తిరుపతి, జూలై 03, మనం న్యూస్: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మంగళవారం చిత్తూరు డెయిరీ స్థానంలో అమూల్ డెయిరీ ని స్థాపించేందుకు భూమి పూజ చేస్తున్నారని, దీనికి ముఖ్యమంత్రి వెంటనే స్వస్తి పలకాలని సిపిఎం మాజీ రాజ్యసభ సభ్యులు పెనుమల్లి మధు డిమాండ్ చేశారు. యశోదా నగర్ లోని సిపిఎం జిల్లా కార్యాలయంలో సోమవారం ఉదయం ఆయన మీడియాతో మాట్లాడారు. అమూల్ డెయిరీ రాష్ట్రంలో పాడి రైతులను కబ్జా చేయడమే కాకుండా వారి ప్రయోజనాలను దెబ్బ తీసే విధంగా విధానాలు ఉన్నాయని విమర్శించారు. అమూల్ డెయిరీ ని ప్రమోట్ చేస్తే వచ్చే ఆదాయం అహ్మదాబాద్ కు పోతుంది మినహా రాష్ట్రానికి ఒరిగేదేమీ లేదన్నారు. రాష్ట్రానికి చిల్లి గవ్వ కూడా ఖర్చుపెట్టే పరిస్థితి లేదన్నారు. సహకార రంగంలో నడుస్తున్న విశాఖ డెయిరీ, విజయవాడలోని విజయ డెయిరీ రైతులకు మేలు చేసేందుకు లీటర్ పై 12 రూపాయలు అదనంగా ఇస్తున్నాయని గుర్తు చేశారు. అలాంటి సహకార డెయిరీలను అమూల్ కు కట్ట పెట్టేందుకు ముఖ్యమంత్రి కుట్రలు పన్నారని విమర్శించారు. విజయవాడ డెయిరీ ని అమూల్ కి అప్పగించేందుకు రంగం సిద్ధమవుతుందన్నారు. విజయవాడ విజయ డెయిరీ కి రైతులు పాలు పోయనీయకుండా, అమూల్ కి పోయాలని క్యాంపులు వేసి మరీ జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్లు, వ్యవసాయ శాఖ ఆర్జెడీలు పనిగట్టుకుని ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలోని చిత్తూరు జిల్లా పాడి పరిశ్రమకు పెట్టింది పేరని అన్నారు. పాల ఉత్పత్తులపై ఆధారపడి జీవిస్తున్న చిత్తూరు రైతాంగానికి వ్యతిరేకంగా అమూల్ డెయిరీ ని తీసుకురావడం వెనుక ముఖ్యమంత్రి ఉద్దేశం ఏంటో జిల్లా పాడి రైతులకు సమాధానం చెప్పాలన్నారు. ముఖ్యమంత్రికి నిజాయితీ ఉంటే పాల రైతులను దగా చేయబోతున్న అమూల్ డైరీ భూమి పూజకి రాకుండా స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కేంద్ర బిజెపి ప్రభుత్వ ఒత్తిడికి తలొగ్గి రాష్ట్రంలోని విద్యా వ్యవస్థలోనూ, వ్యవసాయ, విద్యుత్ రంగంలోనూ సంస్కరణలు తీసుకొచ్చి ప్రజలపై భారాలు మోపుతున్నారని విమర్శించారు. నూతన విద్య వ్యవస్థను తీసుకొచ్చి రేషనలైజేషన్ పేరుతో 5500 పాఠశాలలను మూత వేయించారన్నారు. ఈ విద్యా సంవత్సరం పిల్లల నమోదు బాగా తగ్గిందన్నారు. పిల్లలకు బూట్లు, బట్టలు, బ్యాగులు, అంబలి, చిక్కీలు మధ్యాహ్నం భోజనం పెట్టి.... పిల్లల చదువుల విషయంలో గొంతులు కోశారన్నారు. రైతులకు ఇచ్చే వడ్డీ రద్దు చేశారని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకుండా చేశారని ఆరోపించారు. కేంద్రంలోని బిజెపి పాలనలో దేశంలో ముస్లింలకు, క్రైస్తవులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. కాషాయ మూకల దాడిని భరించలేక హిందూమతంలో చేరినప్పటికీ అక్కడ కూడా రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. బిజెపి పాలనలో రాజ్యాంగ వ్యవస్థకే ముప్పు వాటిల్లిందని అన్నారు. కామన్ సివిల్ కోర్టు ఉమ్మడి పౌరస్మృతి పేరుతో దేశంలో విభజన తెచ్చేందుకు పథకం ప్రకారం బీజేపీ పావులు కదుపుతోందని విమర్శించారు. లా కమీషన్ తిరస్కరించినప్పటికీ తిరిగి పట్టు పట్టి పార్లమెంటులో బిల్లు పెట్టడానికి బిజెపి ప్రయత్నించడం దారుణమని విమర్శించారు. మీడియా సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందారపు మురళి పాల్గొన్నారు.

## సమస్యలపై సిఎంకి వినతిపత్రం ఇవ్వనున్న ఆవుల శాంతమూర్తి




బంగారుపాళ్యం, జూలై 3, మనం న్యూస్: చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం తుంబకుప్పం గ్రామానికి చెందిన రైతు నాయకుడు ఆవుల శాంతమూర్తి మాట్లాడుతూ, మామిడి రైతులకు ప్రభుత్వం చాలా చిన్నచూపు చూస్తుందని, దీనిపై చిత్తూరుకు రానున్న ముఖ్యమంత్రికి మంగళవారం రైతు పక్షాన రైతుల సమస్యలపై ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇవ్వనున్నట్లు బంగారుపాళ్యం ప్రెస్ క్లబ్ నందు తెలియజేశారు. మామిడి రైతులకు తోతాపురిపై గిట్టుబాటు ధర 20 రూపాయలు ప్రకటించాలని, నష్టపోయిన రైతులకు ఎకరాకు 20000 రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని మీడియా ముందు తెలియజేశారు. పంట రుణాలపై వడ్డీ మాఫీ చేసి రుణాలు రీ షెడ్యూల్ చేయాలని, మామిడి రైతులకు ప్రతి రైతుకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని తెలియజేశారు. గుజ్జు పరిశ్రమల ద్వారా ప్రభుత్వం ప్రవేటు ఫ్యాక్టరీకి దీటుగా జిల్లాలో మూడు మామిడి గుజ్జు పరిశ్రమలో ఏర్పాటు చేయాలని, కలెక్టర్ కనీస మద్దతు ధర ప్రకటించినప్పటికీ వాటిని అమలు చేయలేని వ్యాపార వ్యవస్థల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉద్యాన శాఖ అధికారులు ప్రతిరోజు మామిడి మండిలను, ర్యాంపులను పర్యవేక్షించి రైతుల కష్ట నష్టాలను తెలుసుకొని ప్రభుత్వానికి నివేదించి రైతులకు నీళ్లు చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. కనీస మద్దతు ధర అమలుచేయని మామిడి వ్యాపార సంస్థలకు ప్రభుత్వం ఇచ్చిన రాయితీలను జారీ చేయాలని జిల్లా రైతు నాయకుడు ఆవుల శాంతమూర్తి తెలియజేశారు.

## కనకదుర్గమ్మకు శివయ్య సారె సమర్పణ



శ్రీకాళహస్తి, జూలై 03, మనం న్యూస్: శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానము తరుపున శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారికి శాకాంబరీ ఉత్సవాలు సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయం నుంచి సారేను సమర్పించారు. సోమవారం శ్రీకాళహ స్తీశ్వర దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, దేవస్థానం ఈఓ కేవీ సాగర్బా బు,పాలకమండలి సభ్యులు, ప్రత్యేక ఆహ్వాన కమిటీ సభ్యులు, దేవస్థానం అధికా రులు కలిసి విజయవాడ కనకదుర్గమ్మకు సారే సమర్పించా రు.వీరికి కనకదుర్గమ్మ ఆలయ ఈఓ భ్రమరాంబ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ లాంచనాలతో సారే కు పూజలు చేసి స్వీకరించారు.

## తిరుపతి అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నాం

- డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి



తిరుపతి కార్పొరేషన్, జూలై 03, మనం న్యూస్: తిరుపతి అభివృద్ధే ధ్యేయంగా అందరి సహకారంతో పని చేస్తున్నామని తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి అన్నారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 12వ డివిజన్లో చేపట్టిన అభివృద్ధి పనులను డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, ఆ వార్డు కార్పొరేటర్, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఎస్.కె. బాబు, కార్పొరేటర్ ఆంజినేయులుతో కలిసి భూమన అభినయ్ రెడ్డి 12 డివిజన్ కెనడి నగర్లో నిర్మించిన సిసి రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి మాట్లాడుతూ తిరుపతి నగరంలో అభివృద్ధికి తమ నగరపాలక సంస్థ కౌన్సిల్ పూర్తి స్థాయిలో పని చేస్తున్నదన్నారు. మాస్టర్ ప్లాన్ రోడ్లతో తిరుపతి ప్రజలకు సౌకర్యవంతంగ రహదారులు అందుబాటులోకి వచ్చాయని, నగరంలో ట్రాఫిక్ తీవ్రతను తగ్గించేందుకు నిర్మించిన ఫ్రీ లెఫ్టుల వలన ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అభినయ్ తెలిపారు. తిరుపతి నగరంలో అన్ని డివిజన్లలో అభివృద్ధికి రానున్న కాలంలో మరిన్ని పనులు చేపడుతామన్నారు. స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు, 12వ డివిజన్ కార్పొరేటర్ ఎస్.కె.బాబు మాట్లాడుతూ 40 లక్షలతో తమ డివిజన్లో సిసి రోడ్లు, అంకాలమ్మ గుడి నుండి ఓల్ వెంకటేశ్వర థియోటర్ వరకు తారు రోడ్డు నిర్మించేందుకు సహాయ సహకారాలు అందించిన డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఎస్.కె.బాబు తెలిపారు. అనంతరం అంకాలమ్మ గుడి ఆటో స్టాండ్ యూనియన్ ఆధ్వర్యంలో జరి గిన కార్యక్రమంలో పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమంలో మునిసిపల్ డిఈ సంజీవ్ కుమార్, మాజీ జెడ్.పి.టి.సి వెంకటమునిరెడ్డి, హరినాధ్, మురళీ, రమేష్ రెడ్డి, కుమార స్వామి, జ్ఞానకుమార్, శేఖర్, రఫీ హింధూస్థాని తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పాల్గొనే బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



చిత్తూరు, జూలై 3, మనం న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మంగళవారం పాల్గొని బహిరంగ సభ ఏర్పాట్లు పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సగిన ష న్మోహన్. సోమవారం సాయంత్రం పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు బహిరంగ సభ ఏర్పాట్ల పనులను ముఖ్యమంత్రి పర్యటనల సమన్వయకర్త తలశీల రఘురాం, రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ మేనేజింగ్ డైరెక్టర్ ఏ. బాబు, స్థానిక శాసన సభ్యులు అరణి శ్రీనివాసులుతో కలిసి పోలీస్ గ్రౌండ్ నందు మంగళవారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి పాల్గొని బహిరంగ సభ ఏర్పాట్ల పనులను, డైరీకి సంబంధించి (ఆడియో విజువల్) వీడియోను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో ప్రభాకర్ రెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ డాక్టర్ జె. అరుణ, వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రేపు రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు బంద్




తిరుపతి ప్రెస్ క్లబ్, జూలై 3, మనం న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలో ఫీజుల దోపిడీ నీ నిరసిస్తూ ఈనెల 5వ తేదీ ఆంధ్ర ప్రదేశ్ వ్యాప్తంగా పాఠశాలల బందుకు పిలుపు నిస్తున్నామని, అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ నాయకులు నాగోతు హరికృష్ణ తెలిపారు. మీడియాతో మాట్లాడుతూ గత నెలలో తాము డిఈఓ తదితర విద్యాధికారుల కార్యాలయాలకు ప్రైవేట్ స్కూళ్లలో జరిగే దోపిడీపై ఫిర్యాదు చేశామని, కానీ అది అరికట్టడంలో అధికారులు విఫలమయ్యారని విమర్శించారు. ఈ రాష్ట్రంలో నెలకొన్నటువంటి ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల పేర్లతోనూ, పుస్తకాల పేర్లతోనూ, యూనిఫాం పేర్లతోనూ టెక్నో, సిబిఎస్ఈ సిలబస్, పాఠశాలకు ఇంటర్నేషనల్ స్థాయి గుర్తింపు ఉందంటూ విద్యార్థులు తల్లిదండ్రులను మోసం చేస్తూ వారి నుండి డబ్బులు తన్నుకోవడమే ధ్యేయంగా పెట్టుకున్న విద్యా సంస్థలు కేంద్ర బిందువులుగా మారుతున్నా యన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించే ప్రయత్నం జరుగుతుందని అలాగే ఈ రాష్ట్రంలో నాడు నేడు పేరుతో రెండు విడుతలుగా చేసినటువంటి అభివృద్ధి పాఠశాలలో కేవలం శిధిలావస్థకు చేరినటువంటి భవనాలకు రంగులు వేసి అద్దె బిల్లులు చేసుకుని, కేవలం వైసీపీ కార్యకర్తలు మాత్రమే లబ్ధి పొందినటువంటి వైఖరి ఈ రాష్ట్రంలో కనిపిస్తుందన్నారు.ఈనెల 5వ తేదీ పాఠశాల బంద్ కు విద్యార్థులు ,విద్యార్థి తల్లిదండ్రులు, సహకరించాలని కోరారు.

## స్విమ్స్‌లో నూతన కార్యాలయం ప్రారంభించిన స్విమ్స్ సంచాలకులు సదాభార్గవి



తిరుపతి, జూలై 03, మనం న్యూస్ : శ్రీవేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్‌లో 4వ అంతస్థులో టిటిడి జాయింట్ ఎగ్జిక్యూటివ్ఆఫీసర్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ ఫుల్ అడిషనల్ చార్జ్ స్విమ్స్ సంచాలకులు ఉపకులపతి సదాభార్గవి పూజ కార్యక్రమంను నిర్వహించి నూతన కార్యాలయంను ప్రారంభించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డావ రామ్ తెలియజేశారు.ఈ సందర్భంగా స్విమ్స్ సంచాలకులు ఉపకు లపతి సదాభార్గవి మాట్లాడుతూ టిటిడి ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, టిటిడి ఈ.ఓ. ఎ.వి.ధర్మారెడ్డి ఆదేశాల మేరకు జూలై 1 నుండి ఫుల్ అడిషనల్ చార్జ్ స్విమ్స్ సంచాలకులు ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరించడం జరిగిందని, ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. స్విమ్స్లో అన్ని రకాల విభాగాలు మరియు వైద్య కళాశాలలు వున్నాయని, స్విమ్స్ను భారతదేశంలో ఎయిమ్స్, జిప్మర్ హాస్పిటల్ల అత్యున్నత స్థాయికి స్విమ్స్ను తీసుకెళతామని, త్వరలోనే అన్ని విభాగాలతోసమీక్ష సమావేశాలు నిర్వహించి ప్రణాళిక బద్ధంగా, మౌళిక సదుపాయాలు, అభివృద్ధి, పేషంట్ సంరక్షణ, పరిశుభ్రత వంటి పలు అంశాలపై ఇక్కడ వున్నటువంటి డాక్టర్లందరితో టీమ్గా కలిసి పనిచేస్తామని, మంచి సూపర్ స్పెషాలిటిహాస్పిటల్గా తీర్చిదిద్దుతామని తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి కృతజ్ఞతలుతెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిటిడి అడిషనల్ హెల్త్ ఆఫీసర్ డావ సునీల్, డిప్యూటి ఇ.ఓ. 8 గోవిందరాజు,ఐటి మేనేజర్ సందీప్ రెడ్డి, స్విమ్స్ డీన్ డావ అల్లాడి మోహన్, రిజిస్ట్రార్ డావ అపర్ణ బిట్ల, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్డావ వనజాక్షమ్మ, మెడికల్ సూపరింటెండెంట్ డావ రామ్, శ్రీ బాలాజి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజి స్పెషల్ ఆఫీసర్డావ జయచంద్రారెడ్డి, శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ప్రిన్సిపల్ డావ శరణ్ జ సింగ్, సీనియర్ ప్రొఫెసర్ డావ రాజశేఖర్, వివిధ వైద్య విభాగాధిపతులు, టిటిడి ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ విభాగాల ఉన్నాతాధికారులు,స్విమ్స్ ఉన్నతాధికారులు, టిటిడి ఎంప్లాయిస్ బ్యాంక్ ప్రెసిడెంట్ చీర్ల కిరణ్, డైరెక్టర్లు, స్విమ్స్ ఉద్యోగులు,టిటిడి ఉద్యోగులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మన ఆరోగ్యం.. మన బాధ్యత..!

- రక్త పరీక్షలతో ప్రాణాంతక రోగాలను గుర్తించవచ్చు
- ఆధునిక వైద్య పరికరంతో గుండె పదిలం గుర్తింపు
- ఉచిత వైద్య శిబిరాలను పర్యవేక్షించిన హర్షిత్ రెడ్డి



చంద్రగిరి, జూలై 3, మనం న్యూస్ : ఆరోగ్యం విషయంలో మనమే బాధ్యత తీసుకోవాలి.. ఆరోగ్య సంరక్షణలో అన్నింటి కన్నా ముఖ్యమైనది తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించు కోవడం.. ఎన్నో రకాల వైద్య పరీక్షలు ఉన్నప్పటికీ అందులో 43 రకాల పరీక్షలను ఉచితంగా చేసుకునే అవకాశం చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మన ముందుకు తీసుకు వచ్చారు. ఇందుకోసం ప్రత్యేకంగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. రక్త పరీక్షలు, గుండె పరీక్ష నిర్వహించి ఇబ్బందులు కనిపించే రోగులకు మెరుగైన వైద్యం కోసం పెద్దాసుపత్రిలకు పంపుతున్నారు. చంద్రగిరి మండలం గంగుడుపల్లి, మండపంపల్లి, దోర్నకంబాల, మల్లయ్యపల్లి, రాయలపురం గ్రామాల్లో జరిగే ఉచిత వైద్య శిబిరాలను ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి సోమవారం పర్యవేక్షణ చేశారు. ప్రతి ఒక్కరూ వీలు కల్పించుకుని సమీపంలోని ఉచిత వైద్య శిబిరాల వద్ద రక్త నమూనాలు ఇవ్వాలని, గుండె పరీక్షలు చేసుకోవాలని సూచించారు. ముందస్తు వైద్య పరీక్షలతో ఆకస్మిక మరణాల సంఖ్యను తగ్గించేందుకు అవకాశం ఉంటుందని హెచ్చరించారు. ఆధునిక వైద్య పరికరాలతో పరీక్షలుగ్రామాల్లో నిర్వహించే ఉచిత రక్త పరీక్షలు, గుండె పరీక్షలను అత్యాధునిక వైద్య పరికరాల సాయంతో నిర్వహిస్తున్నారు. విలువైన ఆరోగ్య పరీక్షలు ఉచితంగా చేయించి ఆపై ఏదేనీ ఆరోగ్య సమస్యలు కనిపిస్తే తక్షణం వారికి వైద్య సేవలు అందించే బాధ్యత ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తీసుకోవడం పట్ల ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది.

# జగనన్న సురక్ష భలేగుంది బాసూ..!!

## పైసా ఖర్చు లేకుండా పనులు..!!.. సర్టిఫికెట్లన్నీ ఫ్రీ..ఫ్రీ



కురబలకోట, జూలై 3, మనం న్యూస్ : జగనన్న సురక్ష కార్యక్రమం కొత్త పుంతలు తొక్కుతోంది. ప్రజల్లో విశ్వాసాన్ని కలిగిస్తోంది. సంక్షేమ పథకాల సమస్యలకు సత్వరం పరిష్కారం లభిస్తోంది. పైసా ఖర్చు లేకుండా పనులు జరుగుతున్నాయి. తొలుత సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గృహ సారుదులు ఇంటింటికి వెళ్లి సమస్యలను గుర్తిస్తున్నారు. తరువాత వాటికి పరిష్కారం చూపుతున్నారు. ఆన్లైన్లో కూడా నమోదు చేస్తున్నారు. ప్రతి సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. 11 రకాలైన సర్టిఫికెట్లను ఉచితంగా అందజేస్తున్నారు. అన్ని రకాల చార్జీలను ప్రభుత్వమే భరిస్తుంది. ప్రజలు కూడా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమం భలే ఉంది బాసు అంటూ సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అన్నమయ్య జిల్లా కురబలకోట మండలంలోని ఎర్రబల్లి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంకు సన్నాహాలు జరుగుతున్నాయని ఆ గ్రామ సర్పంచ్ నాగరత్న ఈశ్వర్ తెలిపారు. వివిధ ప్రభుత్వ పథకాలు అర్హులకు అంద చేయడం, అదేవిధంగా సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడం కోసం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ రెడ్డి సహకారంతో పెద్ద ఎత్తున రోడ్లు ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామంలో రోడ్డు లేని ఊరు లేదన్నారు. తాగు, సాగు నీటి సమస్య చూద్దామన్నా ఎక్కడా లేదన్నారు. వివిధ ప్రభుత్వ పథకాలు అర్హులకు అందుతున్నాయ న్నారు. మండలంలోని టాప్ స్థాయిలో మా గ్రామంలో ఓ కుటుంబీకులకు జగనన్న పథకాల ద్వారా రూ.7 లక్షలకు పైగా లబ్ధి చేకూరిందన్నారు. పథకాలు అందని వారు ఉంటే జగనన్న సురక్ష కార్యక్రమం దృష్టికి తీసుకురావచ్చన్నారు. ఎవరికి ఎలాంటి సమస్య ఉన్నా అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకురావచ్చన్నారు. 11 రకాలైన సేవలను ఉచితంగా అందజేస్తారన్నారు. కుల, ఆదాయ ఇతర సర్టిఫికెట్లను కూడా త్వరితగతిన ఇస్తారన్నారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లాలోనే ఎక్కడా లేని విధంగా కంటే వారి పల్లి వద్ద విలువైన స్థలంలో పక్క ఇండ్లు మంజూరు చేయడం జరిగింద న్నారు. గ్రామం సంపూర్ణ అభివృద్ధి దిశలో పయని స్తోందన్నారు. గతంలో వివిధ పనుల కోసం ప్రజలు ఆఫీసులు చుట్టూ తిరగాల్సి వచ్చేదన్నారు. సీఎం జగన్ పాలనలో అధికారులు, ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది, సర్పంచులు, వాలంటీర్లు, గృహసారథులు కన్వీనర్లు ప్రజల వద్దకే వెళ్లి ఎవరి స్థాయిలో వారు సమస్యలను పరిష్కరిస్తున్నారన్నారు. ప్రభుత్వ పాలన ప్రతి ఇంటి గడప తొక్కుతోందన్నారు. పైసా ఖర్చు లేకుండా జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజలకు పనులు జరుగుతాయన్నారు.

# విష ప్రచారం చేయడంలో జగన్ సిద్ధహస్తుడు

- వైఎస్ హయాంలో సక్రమమైన కట్టడం ఇప్పుడు అక్రమమా
- జగన్ తీరుపై మండిపడ్డ బోండా ఉమ

విజయవాడ, జూలై 3 (మనం న్యూస్): లింగమనేని గెస్ట్ హౌస్ అటాచ్ మెంట్పై ఏసీబీ కోర్టు తీర్పుకు సీఎం జగన్ రెడ్డి, అతని అవినీతి మీడియా వక్ర భాష్యాలు చెబుతోందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు మరోమారు విమర్శలు గుప్పించారు. విష ప్రచారం చేయడం.. ప్రజల మెదళ్లలో విషబీజాలు నాటి పబ్బం గడుపుకోవడం జగన్ రెడ్డికి అవినీతితో అబ్బిన విద్యని బోండా ఉమా అన్నారు. 2005లో రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం లింగమనేని గెస్ట్ హౌస్ నిర్మాణానికి అనుమతిచ్చిందని, ఆనాడు అది సక్రమకట్టడమేనని ఉడా విభాగం తేల్చిందన్నారు. 2020లో జగన్ రెడ్డికి మాత్రం అది అక్రమకట్టడంగా కనిపించిందని ఎద్దేవా చేశారు. పచ్చకామెర్లవాడికి లోకమంతా పచ్చగా కనిపించినట్టు, క్విడ్ ప్రోకో నుంచి పుట్టిన సాక్షిమీడియాకు, దాని యాజమాన్యానికి ప్రతిదీ క్విడ్ ప్రోకోగానే కనిపిస్తుందన్నారు. రాజధానిలో క్విడ్ ప్రోకో అని గతంలో జగన్ విషప్రచారం చేశారని, ముఖ్యమంత్రి అయ్యాక ఎలాంటి విచారణ జరపకుండా తేలుకుట్టిన దొంగలా ఉండిపోయారన్నారు. గతంలో అధికారం కోసం రాజధానిలో 5 లక్షల కోట్ల విలువైన భూములు కొట్టేశారన్న జగన్ రెడ్డి, 4 ఏళ్లలో దానిపై ఎందుకు విచారణ జరిపించలేదని ప్రశ్నించారు. ంద్రబాబు నివాసముంటున్న లింగమనేని గెస్ట్ హౌస్ ఒక్కటే జగన్‌కు, అతని ప్రభుత్వానికి అక్రమకట్టడంగా కనిపించడం పైశాచికత్వంకాక మరేమిటని ప్రశ్నించారు. జగన్ విషప్రచారంలో సిద్ధహస్తుడని ప్రజలకు బాగా అర్థమైందన్నారు.

అధికార మదంతో జగన్ చేసే ప్రతిపని, మాట్లాడే ప్రతిమాటకు టీడీపీ ప్రభుత్వం రాగానే ఇంతకింత బదులిస్తామని బోండా ఉమా హెచ్చరించారు. అదే కరకట్టపై ఉన్న ఆశ్రమాలు, ఇస్కాన్ మందిరాలు, ప్రకృతి వైద్యశాలలు, ఇతరత్రా కట్టడాలు ఏవీ జగన్ రెడ్డికి అక్రమకట్టడాలుగా కనిపించలేదా? అంటూ నిలదీశారు. లింగమనేని గెస్ట్ హౌస్ చంద్రబాబు సొంత ఆస్తికాదని, గత ప్రభుత్వం దాన్ని ఆయన అధికారిక నివాసంగా కేటాయించిందన్నారు. ప్రభుత్వం ముఖ్యమంత్రులకు, ప్రతిపక్షనేతలకు అధికారిక నివాసాలు కేటాయించడం ఎప్పటి నుంచో వస్తున్న సాంప్రదాయమేనని అన్నారు. గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జగన్ కోరినట్టు, లోటస్ పాండ్ భవనాన్ని ఆయన అధికారిక నివాసంగా గుర్తించిన విషయాన్ని ఈ సందర్భంగా బోండా ఉమా గుర్తుచేశారు. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక ప్రభుత్వ పరంగా నేటికీ చంద్రబాబుకు అధికారిక నివాసం కేటాయించలేదని విమర్శించారు. ఉంటున్నదాన్నే అక్రమకట్టడమని, కూల్చేస్తామని బెదిరిస్తున్నారన్నారు. జగన్ రెడ్డి గతంలో చంద్రబాబు రూ.6 లక్షల కోట్లు మింగేశారని ఎంపరర్ ఆఫ్ కరెప్షన్ పేరుతో తప్పుడు సమాచారంతో పుస్తకాలు ముద్రించారని, ముఖ్యమంత్రి అయ్యాక ఒక్కరోజు కూడా దానిపై మాట్లాడలేదని దుయ్యబట్టారు.

# సీఎం జగన్‌ను కలిసిన శ్రీలంక ప్రతినిధులు



అమరావతి, జూలై 3, మనం న్యూస్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని శ్రీలంక ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో సోమవారం శ్రీలంక ఈస్టర్న్ ప్రావిన్స్ గవర్నర్ సెంథిల్ తొండమాన్, శ్రీలంక డిప్యూటీ హైకమిషనర్ డాక్టర్ డి.వెంకటేశ్వరన్, ఇతర అధికారులు సీఎం జగన్తో సమావేశమయ్యారు. దీనిలో భాగంగా తమ దేశంలో శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మించాలని శ్రీలంక ప్రతినిధులు కోరారు. శ్రీలంక నుంచి భారత దేశానికి వచ్చే భక్తుల్లో 50శాతం మంది తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయానికి వస్తారని, వారి ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు గురించి విన్నామని శ్రీలంక ప్రతినిధులు సీఎం జగన్కు తెలిపారు. ఏపీలో జరుగుతున్న అభివృద్ధి గురించి విన్న తర్వాత సీఎం వైఎస్ జగన్ను వ్యక్తిగతంగా కలిసి ఆహ్వానించాలన్న తమ అధ్యక్షుడు ఆదేశాల మేరకు ముఖ్యమంత్రిని కలిసినట్లు శ్రీలంక ప్రతినిధులు తెలిపారు. వ్యవసాయ, పారిశ్రామిక, పర్యాటక రంగాల్లో ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని వారు పేర్కొన్నారు. ఆక్వారంగం, వాటి ఎగుమతుల్లో ఏపీ గణనీయ ప్రగతి సాధించిన నేపథ్యంలో... శ్రీలంకలో కూడా ఆక్వారంగ ప్రగతికి సహకారం అందించాలని కోరారు. కోవిడ్, దిగుమతులు కారణంగా దెబ్బతిన్న శ్రీలంక ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతోందని.., ఖనిజవనరులు, పర్యాటకరంగంలో పెట్టుబడులకు శ్రీలంక ప్రభుత్వం ఆహ్వానిస్తోందని ఈ సందర్భంగా తెలిపారు.

## జులై 13న చంద్రయాన్ 3 ప్రయోగం..

న్యూఢిల్లీ, జూలై 3 : జాబిల్లిపై అన్వేషణకు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ప్రతిష్ఠాత్మకంగా చేపడుతోన్న చంద్రయాన్-3 ప్రయోగానికి ముహూర్తం ఖరారయ్యింది. జులై 13న ఈ ప్రయోగం చేపట్టనున్నట్లు ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ సోమవారం అధికారికంగా వెల్లడించారు. ప్రయోగ లాంఛ్ విండో జులై 19వ తేదీ వరకు ఉందని తెలిపారు. చంద్రయాన్-3 ప్రయోగ తేదీపై ఇటీవల అనధికారిక వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. అప్పట్లో వాటిపై స్పందించిన సోమనాథ్.. తేదీని ఇంకా నిర్ణయించలేదని తెలిపారు. తాజాగా దీనిపై ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన.. 'ఈసారి చంద్రుడి ఉపరితలంపై సాఫ్ట్‌లాండింగ్‌లో విజయవంతమవుతామని విశ్వాసంగా ఉన్నాం. జులై 13-19 వరకు లాంఛ్ విండో అందుబాటులో ఉంది. తొలి రోజే ప్రయోగం చేపట్టాలని భావిస్తున్నాం' అని వెల్లడించారు. చంద్రయాన్ సిరీస్‌లో ఇది మూడో ప్రయోగం. జీఎస్ఎల్వీ ఎం-3 భారీ వాహకనౌక ద్వారా ఈ ప్రయోగం చేపట్టనున్నారు. ప్రస్తుతం ఈ ప్రయోగ పనులు చివరి దశకు చేరుకున్నాయి. చంద్రుడి ఉపరితలంపై సాఫ్ట్‌లాండింగ్ అయ్యేలా దీన్ని చేపట్టనున్నారు. ల్యాండర్-రోవర్ కాంబినేషన్తో దీన్ని ప్రయోగించనున్నారు. ఇప్పటికే చంద్రయాన్ 2లో ప్రయోగించిన ఆర్బిటర్ చంద్రుడి చుట్టూ కక్ష్యలో తిరుగుతోంది. అదే ఆర్బిటర్ను చంద్రయాన్ 3కి వినియోగించుకోనున్నారు. ఇప్పటివరకు అమెరికా, రష్యా, చైనా దేశాలు చంద్రుడి ఉపరితలంపై విజయవంతంగా తమ వాహకనౌకలను ల్యాండ్ చేయగలిగాయి. ఈ మైలురాయిని సాధించిన నాలుగో దేశంగా అవతరించాలని భారత్ ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగానే.. చంద్రుడి దక్షిణ ధ్రువాన్ని ఆవిష్కరించడమే లక్ష్యంగా 2019లో చంద్రయాన్-2 ప్రయోగాన్ని చేపట్టింది. అయితే చంద్రుడి ఉపరితలంపై సాఫ్ట్‌లాండింగ్ సమయంలో విఫలమైంది. అయినప్పటికీ ఎనిమిది సాంకేతిక పరికరాలతో కూడిన ఆర్బిటర్ మాత్రం ఇంకా కక్ష్యలో విజయవంతంగా తిరుగుతోంది. ఇక, అంతకుముందు.. 2008లో చంద్రయాన్-1 (ల్యాండర్ లేకుండా ఆర్బిటర్, ఇంపాక్టర్‌తో జరిపిన ప్రయత్నం)ను చేపట్టింది. అది విజయవతంగా జాబిల్లి ఉపరితలంపై నీటి జాడలను గుర్తించింది. అయితే, అది రెండేళ్ల పాటు పనిచేసే విధంగా రూపొందించినప్పటికీ.. దాదాపు ఏడాదిలోనే దాంతో సంబంధాలు తెగిపోయాయి. చంద్రుడి చుట్టూ తిరుగుతూ మొత్తం 312 రోజులు సేవలు అందించిన తర్వాత.. ఆ మిషన్ ముగిసినట్లు ఆగస్టు 2009లో ఇస్రో ప్రకటించింది. తాజాగా చేపడుతోన్న చంద్రయాన్ 3 ఈ మిషన్ విజయవంతమైతే మాత్రం భారత అంతరిక్ష పరిశోధనలో కీలక అడుగుపడినట్లే.

## రాంగ్ సిగ్నలింగ్ వల్లే రైలు దుర్ఘటన

న్యూఢిల్లీ, జూలై 3 : ఒడిశాలో గత నెలలో జరిగిన రైలు దుర్ఘటనకు గల కారణాలను విచారణ కమిటీ వెల్లడించింది. రాంగ్ సిగ్నలింగ్ వల్లే ఈ ఘోర రైలు ప్రమాదం చోటుచేసుకుందని తేల్చింది. దీంతోపాటు అనేక స్థాయిల్లో లోపాలు ఉన్నట్టు గుర్తించిన రైల్వే సేఫ్టీ కమిషన్.. తన దర్యాప్తు నివేదికను రైల్వే బోర్డుకు సమర్పించింది. గతంలో ఇదే తరహాలో జరిగిన పొరపాట్ల నుంచి పాఠాలు నేర్చుకొని ఉంటే ఈ రైలు ప్రమాదం తప్పేదని అభిప్రాయపడింది. రాంగ్ వైరింగ్, రాంగ్ కేబుల్ వల్ల 2022 మే 16న ఇదే తరహా దుర్ఘటన ఖరగ్‌పూర్ డివిజన్‌లో చోటుచేసుకుందని నివేదిక తెలిపింది. అప్పుడే దాన్ని సరిచేసే చర్యలు చేపట్టి రాంగ్ వైరింగ్ సమస్యను పరిష్కరించి ఉంటే ఒడిశాలోని బహనాగా బజార్ వద్ద ఈ రైలు దుర్ఘటన చోటు చేసుకొని ఉండేది కాదని తెలిపింది. సిగ్నలింగ్, సర్క్యూట్ మార్పులో లోపాలే ఈ ప్రమాదానికి కారణమని తేల్చింది. ఒడిశాలోని బాలేశ్వర్లో జూన్ 2న రాత్రి కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ సహా మూడు రైళ్లు అనూహ్య రీతిలో ఢీకొన్న ఘటన దేశ వ్యాప్తంగా పెను విషాదం నింపిన సంగతి తెలిసిందే. రైలు దుర్ఘటనలో 292మంది ప్రాణాలు కోల్పోగా 1000 మందికి పైగా గాయపడ్డారు. యావత్ దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిన ఈ ఘటనపై కుట్ర కోణం ఆరోపణలు రావడంతో రైల్వే బోర్డు సిఫారసు మేరకు రంగంలోకి దిగిన కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ)దర్యాప్తు కొనసాగిస్తోంది. అయితే, తొలుత రైల్వే సేఫ్టీ కమిషన్ విచారణ జరపడంతో ఆ కమిటీ విచారణను పూర్తి చేసి నివేదికను రైల్వే బోర్డుకు తాజాగా సమర్పించింది.

## మంత్రిమండలి భేటీ ఫలప్రదం

న్యూఢిల్లీ, జూలై 3 : ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశం ముగిసింది. దాదాపు ఐదు గంటల పాటు.. సుదీర్ఘంగా కొనసాగింది. ప్రగతి మైదాన్ భవన్‌లో ప్రధాని మోడీ అధ్యక్షతన మొదటి సారి మంత్రి వర్గ సమావేశం జరిగింది. భారతీయ జనతా పార్టీ 9 ఏళ్ల పాలన, సార్వత్రిక ఎన్నికలు, ఐదు రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలపై చర్చించినట్టు సమాచారం. తెలంగాణ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, మిజోరాం, చత్తీస్‌గడ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలపైనా ప్రధాన చర్చ జరిగినట్టు తెలుస్తుంది. అటు.. సమావేశం సక్సెస్ అయిందని ప్రధాని మోడీ నరేంద్ర మోడీ ట్వీట్ చేశారు. వివిధ అంశాలను అభిప్రాయాలను పంచుకున్నామని పేర్కొన్నారు. ఇక, కొత్తగా నిర్మించిన ప్రగతి మైదాన్ భవన్లో జరిగిన ఈ భేటీకి కేబినెట్ మంత్రులతో పాటు స్వతంత్ర హోదా కలిగిన మంత్రులు, సహాయ మంత్రులు, ఆయా శాఖలకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు. అయితే, ఈసారి విధానపరమైన నిర్ణయాలేమీ లేవు. తొమ్మిదేళ్ల పాలన, ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలతోపాటు వచ్చేఏడాది జరగనున్న సార్వత్రిక ఎన్నికలు, ఆయా రాష్ట్రాల అసెంబ్లీల ఎన్నికలు, రాబోయే రోజుల్లో ప్రభుత్వ ప్రాధాన్యాతాంశాలు, ఈ నెల 20న ప్రారంభం కానున్న పార్లమెంటు వర్షాకాల సమావేశాలు, కీలక బిల్లులు సహా పలు ముఖ్య విషయాలపై చర్చించినట్టు తెలుస్తోంది. మరోవైపు, కేంద్ర మంత్రి మండలిలో జరిగే మార్పులు, చేర్పులపై కూడా ఈ భేటీలో ప్రధాని నరేంద్ర మోడీ సంకేతాలు ఇచ్చారని తెలుస్తోంది. కేంద్ర మంత్రి వర్గ విస్తరణ పై ప్రసార మాధ్యమాల్లో విస్తృత ప్రచారం సాగుతోంది.. త్వరలో కొన్ని రాష్ట్రాల బీజేపీ అధ్యక్షుల నియామకంపై కూడా నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది.. వచ్చే శుక్రవారం వరకు కర్నాటక, తెలంగాణ, మహారాష్ట్ర పర్యటనలో ఉండబోతున్నారు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము.. జులై 7వ తేదీ తర్వాతనే ఢిల్లీకి తిరిగి రానున్న వెళ్లనున్నారు.. ఈ వారాంతంలో కేంద్ర మంత్రివర్గంలో మార్పులు, చేర్పులు ఉండే అవకాశం ఉందంటున్నారు.. వచ్చే శని, ఆదివారం నాడు కేంద్ర మంత్రివర్గం విస్తరణ ఉండే అవకాశం ఉందనే ప్రచారం సాగుతోంది. లేకపోతే, ఆగస్టు 11న వర్షాకాల సమావేశాలు ముగిసిన తర్వాతనే కేబినెట్ విస్తరణ ఉండే అవకాశం. జులై 20 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కాబోతున్నాయి.. కేంద్ర మంత్రివర్గ విస్తరణలో, కొత్తగా బాధ్యతలు చేపట్టే మంత్రులకు ఆయా శాఖలపై అవగాహన కలిగేందుకు సమయం ఉండాలనే ఆలోచనలో అధికార బీజేపీ అగ్రనాయకత్వం ఉందట.. ఇక, బీజేపీ సంస్థాగత మార్పులతో పాటు, కేంద్ర మంత్రివర్గంలో కూడా ఒకేసారి మార్పులుంటాయని సమాచారం.

## సంచలనం రేపుతున్న లేఖ



హైదరాబాద్, జూలై 3 (మనం న్యూస్): వచ్చే వారం హైదరాబాద్-ఢిల్లీ-హైదరాబాద్ మార్గంలో 'బాలాసోర్ తరహా రైలు ప్రమాదం' జరుగుతుంది అని హెచ్చరిస్తూ దక్షిణ మధ్య రైల్వేకు ఇటీవల వచ్చిన లేఖ సంచలనం రేపుతోంది. ఈ విషయాన్ని రైల్వే అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఒడిశాలోని 'బాలాసోర్ దగ్గర మూడు రైళ్లు ఢీకొన్న క్రమంలో ఒక ఘోర ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఏకంగా 293 మంది చనిపోయారు. కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ బహనాగ బజార్ రైల్వే స్టేషన్ సమీపంలో ప్రధాన లైన్కు బదులుగా గూడ్స్ రైలు ఆగి ఉన్న లూప్లోకి ప్రవేశించి అక్కడే నిలిచి ఉన్న గూడ్స్ రైలును ఢీకొట్టింది, పక్కకి ఒరిగి పోయింది. ఇక ఆ తరువాత, బెంగళూరు-హౌరా ఎక్స్‌ప్రెస్ కూడా బోల్తా పడిన కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ కోచ్‌లను ఢీకొంది. ఇక సిఆర్ఎస్ విచారణతో పాటు రైలు ప్రమాదంపై సిబిఐ కూడా విచారణ జరుపుతోంది. ప్రమాదం తర్వాత, ఆగ్నేయ రైల్వేకు చెందిన పలువురు ఉన్నతాధికారులను రైల్వే శాఖ బదిలీ కూడా చేసింది. రైలు ప్రమాదానికి సిగ్నల్స్ విషయంలో నిర్లక్ష్యం లేదా ఉద్దేశపూర్వక జోక్యమే కారణమని ప్రాథమిక విచారణ సూచించింది. ఇక ఆ సంగతి అలా ఉండగానే సరిగ్గా అదే తరహా ఘోర దుర్ఘటన జరగబోతోందని అంటూ సికింద్రాబాద్ ప్రధాన కేంద్రంగా పనిచేస్తున్న దక్షిణ మధ్య రైల్వే జోన్ అధికారులకు తాజాగా ఒక బెదిరింపు లేఖ అందింది. గుర్తు తెలియని వ్యక్తి ఈ లేఖను రైల్వే అధికారులకు పంపించాడని చెబుతున్నారు. హైదరాబాద్- ఢిల్లీ మార్గంలో బాలాసోర్ తరహా ప్రమాదం జరగనుందని, ఇది విశ్వసనీయ వర్గాల నుంచి అందిన సమాచారం అని చెబుతూ ఈ లేఖను రాశారు.

## ద్రవిడ యూనివర్సిటీలో జూలై 4 నుండి సెమిస్టర్ పరీక్షలు

కుప్పం, జూలై 3, మనం న్యూస్ : ద్రావిడ విశ్వవిద్యాలయంలో యుజి పిజి (మొదటి, మూడవ సెమిస్టర్) పరీక్షలను జూలై 4వ తేదీ నుండి జూలై 14వ తేదీ వరకు ముందస్తు షెడ్యూల్ ప్రకారం నిర్వహించడం జరుగుతుందని వర్సిటీ రిజిస్ట్రార్ డా.ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. కావున సంబందిత సెమిస్టర్ విద్యా ర్థులు వర్సిటీ ప్రాంగణంలో జరిగే పరీక్షలకు హాజరు కావాలని కోరారు. పరీక్షలు ముగిసిన వెంటనే త్వరితగతిన ఫలి తాలను వెల్లడిరచేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఓ దుర్గ ప్రవీణ్ పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీలోకి నెల్లూరు ఆనం

- కండువా కప్పి ఆహ్వానించిన సీఎం జగన్

గుంటూరు, జూలై 3, మనం న్యూస్ : నెల్లూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీకి ఊహించిన దెబ్బ తగిలింది. టీడీపీ నేత ఆనం జయకుమార్‌రెడ్డి సోమవారం వైఎస్సార్సీపీలో చేరారు. సీఎం వైఎస్ జగన్ సమక్షంలో ఆయన పార్టీలో చేరడం గమనార్హం. సోమవారం క్యాంప్ కార్యాలయానికి వెళ్లిన ఆనం జయకుమార్‌రెడ్డి, సీఎం జగన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన వైఎస్సార్సీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆ సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆనం విజయకుమార్‌రెడ్డి, వైయస్సార్సీపీ నేత కోటిరెడ్డి కూడా వెంటే ఉన్నారు. రాజకీయ చరిత్ర ఉన్న తమ కుటుంబాన్ని చాలాకాలంగా టార్గెట్ చేశారంటూ, పైగా చంద్రబాబు సైతం మోసం చేస్తూ వస్తున్నారని, తనను నమ్ముకున్న వర్గీయులకు సైతం ఏం చేయలేకపోతున్నానని ఆనం జయకుమార్‌రెడ్డి అసంతృప్తితో ఉన్న సంగతి తెలిసిందే.

# 'టికెట్'...కోసం....'పోటా'...'పోటీ'..!!

- ఎమ్మిగనూరు తెదేపా టికెట్ దక్కేదెవరికో??!!
- టికెట్ కోసం యత్నిస్తోన్న రియల్టర్ కొంకతి లక్ష్మీనారాయణ
- అధిష్టానం దృష్టిలో కొంకతి కాన్సెప్ట్
- కొంకతికే ఛాన్స్ అని జోరుగా ప్రచారం...

కర్నూలు, జూలై 03, మనం బ్యూరో : కర్నూలు జిల్లాలో తెలుగుదేశం పార్టీ నుంచి పోటీ చేసేందుకు పలువురు బీసీ నాయకులు ప్రయత్నిస్తున్నారు. కర్నూలు పార్లమెంట్ అధ్యక్షుడి స్థానం బి.సి.వర్గానికి దక్కడంతో ఆ వర్గానికే చెందిన నేతకు ఎమ్మిగనూరు టిక్కెట్ సైతం దక్కనుందనే చర్చ సాగుతోంది. వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తుండడంతో ,తెలుగుదేశం పార్టీ కూడా బీసీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చేందుకు పావులు కలుపుతోన్నట్లు సమాచారం. దీంతో వివిధ బీసీ సామాజిక వర్గాలు టిడిపి టికెట్ కోసం కసరత్తు చేస్తున్నాయి.అందులో భాగంగా ఎమ్మిగనూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు బీసీ నాయకుడు ఒకరు గట్టి ప్రయత్నం చేస్తున్నారు.ఎమ్మిగనూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రస్తుతం వైసీపీ శాసనసభ్యుడుగా చెన్నకేశవరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు .వచ్చే ఎన్నికల్లో తన కుమారుడు జగన్ మోహన్ రెడ్డికి పార్టీ టికెట్టు ఇవ్వాలని ఆయన గట్టి పట్టు పడుతున్నారు.ఒకవేళ తన కుమారుడికి పార్టీ టికెట్ ఇవ్వకపోతే తానే పోటీ చేస్తానని చెన్నకేశవరెడ్డి అనుచర వర్గంతో పేర్కొంటున్నట్లు సమాచారం. ఇది ఇలా ఉండగా టిడిపి నుంచి మాజీ మంత్రి, దివంగత నేత బివి మోహన్ రెడ్డి తనయుడు మాజీ శాసన సభ్యుడు బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి పోటీ చేసేందుకు సన్నద్ధమయ్యారు. ప్రస్తుతం ఆయన నియోజకవర్గ ఇంన్చార్జిగా కొనసాగుతున్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో బీసీ సామాజిక వర్గం అధికంగా ఉంది. ముఖ్యంగా పద్మశాలి, నేసే సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు అధికంగా ఉన్నారు. ఈ సామాజిక వర్గంతో పాటు ఇతర బీసీ సామాజిక వర్గాలు వాల్మీకి, కురువ, వడ్డెర ,ముస్లిం మైనారిటీల ఓటర్లు కూడా అధికంగా ఉన్నారు. పద్మశాలి, నేసె సామాజిక వర్గం ఎమ్మిగనూరు పట్టణంలో అధికంగా ఉంది. చేనేత రంగంపై ఈ వర్గం అధికంగా ఆధారపడి జీవనం సాగిస్తోంది. అయితే గత ప్రభుత్వాలు ఏవీ అభివద్ధికి



ప్రత్యేక శ్రద్ధ వహించకపోవడంతో, పేదవాడు పేదవాడు గా, మధ్య తరగతి మధ్య తరగతి గా, ధనికులు ధనికులు గానే ఉంటున్నారని భావించి, అణగారిన వర్గాల అభివద్ధి కోసం చేయూతనందించాలని లక్ష్యంతో కొంకతి లక్ష్మీనారాయణ సేవా భావంతో రాజకీయ రంగ ప్రవేశం చేసేందుకు సన్నద్ధమయ్యారు. దాదాపు 70 వేల సామాజిక వర్గానికి చెందిన లక్ష్మీనారాయణ , టిడిపి నుంచి పోటీ చేసేందుకు గట్టి ప్రయత్నాలు సాగిస్తున్నారు.గతంలో ఆయన పోలీస్ కానిస్టేబుల్ గా వివిధ మండలాల్లో ఉద్యోగ బాధ్యత నిర్వహించి అనేక ప్రాంతాల ప్రజలతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నారు.కానిస్టేబుల్ గా సుమారు 16 సంవత్సరాలు పాటు ఉద్యోగ బాధ్యత నిర్వహించిన తర్వాత ,2010 సంవత్సరంలో తన ఉద్యోగానికి రాజీనామా చేశారు. ప్రభుత్వ శాఖలో ఉంటూ ప్రజలకు ఎక్కువ మందికి సేవ చేయలేమని భావించిన కొంకతి లక్ష్మీనారాయణ తన ఉద్యోగానికి రాజీనామా చేసిన తర్వాత వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురి మన్ననలు పొందుతున్నారు. ప్రజాసేవకు అంకితమైన లక్ష్మీనారాయణ శాసన సభ్యుడుగా నియోజకవర్గ ప్రజలకు మరింత సేవ చేయాలని, అభివద్ధి కార్యక్రమాలు చేపట్టాలని లక్ష్యంతో ఆయన పావులు కదుపుతున్నట్లు



తెలుస్తోంది. ఇప్పటికే ఆయన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లను కలిసి తన విన్నపాన్ని వివరించినట్లు తెలిసింది. ఇప్పటికే ఆయన ఎమ్మిగనూరు నియోజకవర్గంలో సర్వే నిర్వహించి ముఖ్య నేతలను కలుసుకుంటూ మద్దతు ఇవ్వాల్సిందిగా కోరుతున్నారు.వచ్చే ఎన్నికల్లో భారీ మొత్తం వైసిపి ఖర్చు చేయనుండడంతో అంతకుమించి ఖర్చు చేసేందుకు లక్ష్మీనారాయణ సమాయాత్తమయినట్లు తెలుస్తోంది. కర్నూలు నగరంలో రియల్ ఎస్టేట్ వ్యాపారంలో రాణించిన రోహిణి ఇన్ఫ్రాస్ట్రక్చర్ అధినేత లక్ష్మీనారాయణ గత కొంతకాలంగా ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలకే కాకుండా, జిల్లాలోని ముఖ్య నేతలందరికీ పరిచయస్తుడుగా కొనసాగు తున్నారు. ఆయన రాజకీయ రంగ ప్రవేశం చేసేందుకు సిద్ధమయ్యారు. కాగా ఎమ్మిగనూరు అసెంబ్లీ నుంచి మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు సన్నద్ధం అవు తున్నట్లు ప్రచారం సాగుతోంది. ఆమెకు దీటుగా అదే సామాజిక వర్గానికి చెందిన కొంకతి లక్ష్మీనారాయణ టిడిపి టికెట్ కోసం పావులు కదుపుతున్నట్లు సమాచారం. టిడిపి అధిష్టాన వర్గం కూడా లక్ష్మీనారాయణ గతంలో నిర్వహించిన సేవా కార్యక్రమాలు, బ్యాక్ గ్రౌండ్, తదితర అంశాలను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. మరి వచ్చే ఎన్నికల్లో ఎమ్మిగనూరు అసెంబ్లీలో టిడిపి టికెట్ ఎవరికి దక్కుతుంది అన్నది వేచి చూడాల్సి ఉంది.

## అనుమతి ఉన్న విత్తనాలను మాత్రమే విక్రయించాలి

- మండల వ్యవసాయ అధికారి



వెల్దుర్తి, జూలై 3, (మనం న్యూస్): వెల్దుర్తి పట్టణములోని బాలాజీ పెస్టిసైడ్స్, విత్తన దుకాణలను సోమవారం మండల వ్యవసాయ అధికారి, అక్బర్ బాషా అకస్మికంగా తనిఖీ నిర్వహించారు. విత్తన దుకాణములోని రిజిస్టర్లను, స్టాకు బోర్డులను, లైసెన్స్ లను, అనుమతి పత్రాలను, బిల్లులను గోడౌన్ లలో ఉన్న విత్తనముల నిల్వలను పరిశీలించారు. బాలాజీ సీడ్స్ పెస్టిసైడ్స్ దుకాణములోని 1328 ప్యాకెట్ల మొక్కజొన్న విత్తనాలకు సంభందించి సరైన పత్రాలు చూపించని సుమారు రూ. 21 లక్షల 24 వేల రూపాయల విలువ గల విత్తన నిల్వలను తాత్కాలికంగా అమ్మకాలను నిలుపుదల చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.విత్తన డీలర్లు స్థాకు రిజిస్టర్లు, బిల్ బుక్స్, స్థాకు బోర్డ్స్ ను రోజు వారీగా తప్పనిసరిగా నమోదు చేస్తూ అనుమతి ఉన్న విత్తనములను మాత్రమే అమ్మాలని హెచ్చరించారు.

## ఘనంగా మత్తిక సంగ్రహణ మెత్సవం





మంత్రాలయం, జూలై 03, (మనం న్యూస్): ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో మత్తిక సంగ్రహణ మెత్సవం వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో ఆషాడ శుద్ధ పూర్ణిమి సందర్భంగా,శ్రీ మఠం నుంచి నదీతీరంలో ఉన్న తులసీ వనం వరకు భాజ భజంత్రీల మధ్య స్వర్ణ పల్లకిలో మత్తిక బందావనాన్ని ఊరేగించారు. అనంతరం తులసి భవనంలో మత్తికకు ప్రత్యేక పూజలు చేసి మంగళ హారతి ఇచ్చారు. అనంతరం అక్కడి నుంచి శ్రీ మఠం వరకు, అశేష భక్తుల నడుమ ఘనంగా ఊరేగించి మత్తికను శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బందావనం ముందు ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మఠం మేనేజర్లు ఎస్కె శ్రీనివాస్, వెంకటేష్ జోషి, ధార్మిక ఇంచార్జి జి శ్రీపతి ఆచార్, సహాయ మేనేజర్ ఐపీ నరసింహా మూర్తి, ధార్మిక సిబ్బంది వ్యాసరాజాచార్, బిందుమాధవాచార్, కుర్ది జయ తీర్థాచార్, తదితర మఠం పండితులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

## విస్తృత స్థాయి సమావేశానికి కదిలిన నాయకులు

గోనెగండ్ల, జులై 03, (మనం న్యూస్): తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎమ్మిగనూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు డా బి వి జయనాగేశ్వర ఆదేశాల మేరకు కర్నూల్ లోని దేవి ఫంక్షన్ హాల్లో కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా బీటీ నాయుడు ప్రమాణ స్వీకారం, జిల్లా విస్తతస్థాయి సమావేశంనకు గోనెగండ్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మండల కన్వీనర్ నజీర్ సాబ్ ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య నాయుడు,గాజులదిన్నె హనుమంతు, రంగ స్వామి నాయుడు, రమేష్ నాయుడు, అచ్చుగట్ల ఫక్రుద్దీన్ ల ఆధ్వర్యంలో మూడు వాహనాలలో బయలుదేరి వెళ్ళారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుండి ఇప్పటి వరకు బిసి సామాజిక వర్గానికి చెందిన నేతలు ఇద్దరు మాత్రమే పార్టీ జిల్లా అధ్యక్షులు గా అయ్యారని అందులో ఉమ్మడి కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షుడు గా కె ఈ కష్ణ మూర్తి కాగా ఇప్పుడు మళ్లీ బోయ కులానికి చెందిన బిటి నాయుడు కు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. కర్నూలు పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలలో బిసి సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు అధికంగా ఉన్నందున మా అధినేత గుర్తించి బిసిలకు జిల్లా అధ్యక్ష పదవిని ఇచ్చారని,అందరూ కలసి కట్టుగా కష్టపడి ఏడు



నియోజకవర్గాలను,ఒక పార్లమెంట్ స్థానాన్ని మా అధినేత చంద్రబాబు నాయుడు కి బహుమతిగా ఇస్తామని అన్నారు. ఆ కార్యకర్తలు ఎర్రబాడు శ్రీను, పెద్ద మరివీడు అబ్దుల్, బుర్రకుంట వెంకటేశ్వర్లు, షేక్ షావలి తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని రక్షించండి



గోనెగండ్ల, జూలై 03, (మనం న్యూస్) : గోనెగండ్ల గ్రామంలోని మైనారిటీ కాలనీ సమీపంలో ఉన్నా సర్వేనెంబర్ 627, 628 లో పేద ముస్లిం మైనార్టీలను గుర్తించి 1992 సం''లో ప్రభుత్వం పట్టాలు పంపిణీ చేయగా అందులో మిగిలిన ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతుందని సదరు భూమిని రక్షించి ప్రభుత్వ అధీనంలో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ను కలిసి స్పందనలో ఫిర్యాదు చేసినట్లు జనసేన పార్టీ నాయకులు గానిగ బాషా పేర్కొన్నారు. కొంతమంది రెవెన్యూ కార్యాలయ సిబ్బంది సలహాలు ఆక్రమణ దారులకు పుష్కలంగా ఉన్నాయని భూమిని అక్రమిస్తున్న వారి దగ్గర ఎటువంటి రికార్డులు లేకున్నా వారికి అండగా నిలిచి సహకరిస్తున్నారని, భూమిని సర్వే చేయించిన చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు తెలిపారు, ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురికావడానికి సహకరిస్తున్న అధికారులపై విచారణ జరిపించి చర్యలు తీసుకొని భూమిని సంరక్షిం చాలని కోరారు, లేనిచో ప్రజల సహకారంతో న్యాయపోరాటం చేస్తామన్నారు.

## శ్రీ మఠంలో గురుపౌర్ణమి వేడుకలు





- ఘనంగా గురు వందనం మెత్సవం
- టీటీడీ పట్టు వస్త్రాల సమర్పణ

మంత్రాలయం, జూలై 03, (మనం న్యూస్ ) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో గురుపౌర్ణిమి వేడుకలు వైభవంగా జరిగాయి. సోమవారం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో, గురుపౌర్ణిమి వేడుకల్లో భాగంగా, గురు వందనం మెత్సవం నిర్వహించారు. ముందుగా తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో, టీటీడీ దానసాహిత్య ప్రాజెక్ట్ ప్రత్యేక అధికారి పగడాల ఆనందతీర్థాచార్ నేతత్వంలో శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బందావనాన్నికి పట్టు వస్త్రాలు, శ్రీవారి ప్రసాదాలను సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. గురు వందనం మెత్సవంలో భాగంగా, ఉయ్యాల మంటపంలో పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులకు వివిధ పుష్పాలతో అంగరంగ వైభవంగా పుష్పాభిషేకం నిర్వహించారు. అనంతరం పగడాల ఆనందతీర్థాచార్ లను శేష వస్త్రము, ఫల మంత్రాక్షితలు, స్వామి వారి జ్ఞాపికను అందజేసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత, పండిత కేసరి రాజా యస్ గిరియాచార్యులు, అప్రమేయ, మఠం యాజమాన్యం మేనేజర్లు ఎస్కె శ్రీనివాస్ రావు, వెంకటేష్ జోషి, ధార్మిక అధికారి శ్రీపతి ఆచార్, ప్రిన్సిపాల్ వాదిరాజాచార్, ధార్మిక సిబ్బంది వ్యాసరాజాచార్, బిందుమాధవాచార్, కుర్ది జయతీర్థాచార్ తదితర మఠం అధికారులు పాల్గొన్నారు.

## గోనెగండ్ల నూతన ఎంఈఓగా బాధ్యతలు స్వీకరణ



గోనెగండ్ల, జూలై 03, (మనం న్యూస్): గోనెగండ్ల మండల నూతన ఎంఇఓ (1) గా జి రామాంజనేయులు సోమవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఆలూరు మండలం బాలుర హైస్కూలులో హెచ్ఎమ్గా పని చేసి అక్కడి నుండి గోనెగండ్లకు బదిలీపై వచ్చాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని, అన్ని పాఠశాలలకు ఇవ్వాల్సిన పాఠ్య పుస్తకాలను, బ్యాగులు, స్కూల్ డ్రెస్లు సకాలంలో అందించి పాఠశాలల పురోగతికి నా వంతు సహకారం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ పోటీలకు సిద్ధంగా ఉండండి


- కమిషనర్ హరిత ఐఏఎస్



తిరుపతి కార్పొరేషన్, జూలై 3, మనం న్యూస్: స్వచ్ భారత్ మిషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది నిర్వహించే స్వచ్ఛ సర్వేక్షన్ పోటీలకు సిద్ధం కావాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ అధికారులను ఆదేశించారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం సాయంత్రం స్వచ్ఛ సర్వేక్షన్ పోటీలపై ఇంజినీరింగ్, ఆరోగ్య విభాగం అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. స్వచ్ సర్వెక్షన్ పోటీలకు చేయాల్సిన ఏర్పాట్లను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ హరిత ఐఏఎస్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్లో భాగంగ త్వరలోనే కొన్ని బృందాలు తిరుపతి నగరాన్ని సంద ర్శిస్తారన్నారు. నగర పాలక సంస్థ ప్రజలను చైతన్యం చేయడం తో బాటు సిబ్బంది కృషితో నగరాన్ని క్లీన్ సిటీగా సిద్ధం చేయాలన్నారు. స్వచ్ సర్వెక్షన్ బృందం అడిగే ప్రశ్నలకు ప్రజలు సరైన సమాధానం ఇచ్చేలా అవగాహన కల్పించాలన్నారు. నగరంలోని పలు చోట్ల గోడలకు అందమైన చిత్రాలు వేయించాలన్నారు. అలాగే వాటర్ బాడీస్ పరిశుభ్రంగా ఉంచాలన్నారు. నగరంలోని అన్ని కూడళ్ళు సుందరీక రించాలన్నారు. అన్ని డివైడర్ల మధ్యలో రంగురంగుల మొక్కలు నాటి పెయింటింగ్స్ చేయించాలన్నారు. ప్రజా మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. అన్ని డ్రైనేజీ కాలువలు శుభ్రంగా చేయించా లన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కట్టడికి కృషి చేయాలన్నారు. అలాగే దుకాణాల్లో ఎక్కడా కూడా ప్లాస్టిక్ వినియోగం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తిరుపతిని క్లీన్ సిటీగా ఉంచేందుకు సహకరిం చాలని, మీ ఇండ్ల వద్దకే వస్తున్న శానిటరీ వాహనాలకు, సిబ్బందికి తడి పొడి చెత్తను విడి విడిగా అందించి నగర శుభ్రతకు సహకరించాలన్నారు. తద్వారా స్వచ్ సర్వెక్షణలో తిరుపతి నగరాన్ని ముందు స్థానంలో నిలిపేందుకు భాగస్వాములు కావాలని కమిషనర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో ఉప కమిషనర్ చంద్ర మౌళీశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామి రెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ హరికృష్ణ, డిఈలు విజయకుమార్ రెడ్డి, రవీంద్ర రెడ్డి, సంజీవ్ కుమార్, గోమతి, మహేష్, నరేంద్ర, శానిటరి సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

- భక్తుల రాకతో బాబా మందిరాలు కిటకిట



శిరివెళ్ల, జూలై 3, (మనం న్యూస్) : శిరివెళ్ల మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో సోమవారం ఆయా సాయిబాబా మందిరాల్లో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబాకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శిరివెళ్ల మెట్ట సమీపంలోని కాశిరెడ్డి నాయన ఆశ్రమం పక్కనే ఉన్న సాయిబాబా మందిరంలో బాబాకు ఉదయం నుంచి భక్తులు పాలాభిషేకం నిర్వహించి. మధ్యాహ్న హారతి, వేల భక్తులకు పలు రకాల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం సంధ్యాహారతి చేపట్టి అనంతరం భక్తులకు బాబా పాద దర్శనం చేయించారు. రాత్రి శేజ్ హారతితో గురుపౌర్ణమి ఉత్సవాలు పూర్తి అయ్యాయి. భక్తుల రాకతో మంది రాలు కిటకిట లాడాయి. ఈ కార్యక్ర మంలో సాయి సేవా సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



## మురుగు కంపులోనే ప్రజల నివాసం : టీజీ భరత్





కర్నూలు సిటీ, జూలై 03, (మనం న్యూస్) : కర్నూల్లోని వార్డుల్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని కర్నూలు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇన్చార్జి టిజి భరత్ అన్నారు. నగరంలోని 48వ వార్డు పరిధిలో ని దౌలత్ నగర్లో ఆయన ఇంటిం టికి వెళ్లి ప్రజలను కలిశారు. తెలుగుదేశం పార్టీ భవి ష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను ప్రజలకు అందించి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఏం చేస్తుందో వివరించారు. వార్డు పర్యటనకు వచ్చిన టీజీ భరత్ కు స్థానికులు సమస్యలను మొరపెట్టుకున్నారు. డ్రైనేజీలు క్లీన్ చేయడం లేదని, అర్హత ఉన్నప్పటికీ పింఛన్ రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టిజి భరత్ మాట్లాడుతూ ఈ వార్డులో డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా ఉందన్నారు. మురుగు వాసనలో ప్రజలు జీవిస్తు న్నారన్నారు. అస్తవ్యస్తంగా ఉన్న ఈ డ్రైనేజీ వ్యవస్థతో ప్రజలకు విపరీ తమైన వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ అధికారులు ఒకసారి ఈ ప్రాంతానికి వస్తే పరిస్థితి తెలుస్తుందన్నారు. ఇక అర్హులైన ప్పటికీ వద్ధులకు, వికలాంగులకు పింఛన్లు రావడం లేదని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల సమస్యలను పరిష్కరిస్తామ న్నారు. కర్నూలును అభివద్ధి చేసేందుకే తాను రాజకీయాల్లోకి వచ్చానని, ఒక అవకాశం ఇచ్చి తనను గెలిపించాలని భరత్ కోరారు. ఇక చిన్న వయసులోనే గుండె జబ్బులతో మత్యువాత పడుతున్న నేటి రోజుల్లో ప్రజల ఆరోగ్యాలను దష్టిలో పెట్టుకొని ఉచిత వైద్య పరీక్షలు చేపిస్తున్నట్లు భరత్ చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు మన్సూర్ ఆలీఖాన్, సౌభాగ్య లక్ష్మీ, అన్వర్, రఫిక్, వలి, భాస్కర్ సద్దాం, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో కొన్ని వినతులు



కర్నూలు సిటీ, జూలై 03, (మనం న్యూస్) : సి బెలగల్లు మండలం కొండాపురం గ్రామ నివాసి హెచ్ విజయకుమార్ మేము నిరుపేదలము కూలి పని చేసుకుంటూ బ్రతుకుచున్నాము నా కూతు రు హెచ్ జ్యోతి 5వ తరగతి చదివారు. నా కూతురు ను దిన్నదేవర పాడు నందు గాని కంబాలపాడు గ్రామమునందు గానీ గురుకుల పాఠశాలలో అడ్మిషన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఓర్వకల్లు మండలం సోమయాజులపల్లె గ్రామ నివాసి మద్దయ్య నాకు సోమయాజులపల్లె గ్రామ పొలిమేరలో సర్వేనెంబర్ 315 లో రెండు ఎకరాల ఒక్క సెంటు భూమి కలదు ఈ భూమిని వేరే వారు ఆక్రమిం చుకొనుచున్నాను న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. గూడూరు మండలం మునగాల గ్రామ నివాసి కటిక ఆలిబాష మేము మా తండ్రికి 5 మంది సంతానం మునగాల గ్రామములో ని సర్వే నెంబర్ 121/1 లోని 5 ఎకరాల 25 సెంట్లు భూమి కలదు ఈ భూమికి సరి హద్దులు తొలగించారు కావున కొలతలు వేయించి సరి హద్దులు చూపాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మద్దికేర మండల కేంద్రము నివాసి సూర్యనారాయణ. నాకు మదికెర గ్రామ పొలిమేరలో సర్వే నెంబర్ 554/1లో 33 సెంట్ల సాగుభుమి కలదు కాని ఆన్లైన్లో పొరపాటున వేరే వారి పేరు నమోదు చేసి యున్నారు అల కాకుండ నాపేరును నమోదు చేయించాలని కోరుతూ అర్జి సమర్పించారు.

## పరమహంస యోగానంద విద్యాలయలో ఘనంగా గురుపూర్ణిమ వేడుకలు



శాంతిపురం, జూలై 3, మనం న్యూస్: స్థానిక పరమహంస యోగానంద విద్యాలయ నందు గురు పూర్ణిమ వేడుకలు ఎంతో అద్భుతంగా నిర్వహిం చారు. కార్యక్రమంలో భాగంగా నూతనంగా చేసినటువంటి చిన్న పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం మరియు విద్యార్థులచే తల్లిదం డ్రులకు పాదపూజ కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ప్రధాన పురోహితులు వెంకట సుబ్బయ్య ఈ గురుపూర్ణిమ విశేషతను ఉద్దేశించి విద్యార్థులకు గురువుల యొక్క ప్రాధాన్యతను వివరిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యాలయ కమిటీ మెంబర్ చక్రపాణి రెడ్డి, విద్యాలయ ప్రిన్సిపాల్ ఆజాద్ హుస్సేన్ మరియు నారాయణ శెట్టి, చంద్రశేఖర్, గణపతి శాస్త్రి, కోదండప్ప మరియు తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జగనన్నకు చెబుదాం, స్పందన వినతులకు సత్వర పరిష్కారం చూపాలి

- అర్జీలు రీ ఓపెన్ కాకూడదు
- జిల్లా కలెక్టర్ డా.జి.సృజన





కర్నూలు సిటీ, జూలై 03, (మనం న్యూస్) : జగనన్నకు చెబుదాం, స్పందన వినతులకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయ న ఆడిటోరియంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన వినతులను జిల్లా కలెక్టర్ డా.జి.సజన, జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మండ లాల్లో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన, జగనన్నకు చెబుదాం ద్వారా వచ్చిన అర్జీల పరిష్కారంలో ఎటువంటి అలసత్వం వహించకూడదన్నారు. జగ నన్నకు చెబుదాం కార్యక్రమానికి అందే వినతులను వెంటనే పరిశీలించి పరిష్కార మార్గం చూపాలని సంబంధిత శాఖల అధికారుల ను ఆదేశిం చారు. ప్రతి హెచ్ఓడి ఈ కార్యక్రమాన్ని సీరియస్గా తీసుకో వాలని స్పష్టం చేశారు. ఎక్కడా పెండింగ్ ఉండకూడదని, అర్జీదారులు సంతప్తి చెందేలా వాటిని పరిష్కరించాలని సూచించారు. అసంతప్తి వ్యక్తం చేసిన అర్జీలపై ప్రత్యేక దష్టి పెట్టాలన్నారు. అర్జీలు ఎట్టి పరిస్థితు ల్లోనూ రీ ఓపెన్ కాకూడదని, కాల పరిమితిలోగా దరఖాస్తులన్నింటిని పరిష్కరిం చాలని కలెక్టర్ ఆదేశించారు. కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ ఆదేశాల ప్రకారం ప్రభుత్వ కార్యాల యాలు, ప్రభుత్వ అనుబంధ సంస్థలు, మున్సిపల్ కార్పొరేషన్, ప్రజా రవాణా వాహనా లకు సంబంధించి 15 సంవత్సరాలు పైబడిన వాహ నాల వివరాలను నిర్ణీత ప్రొఫార్మాలో పూర్తి చేసి, రవాణా శాఖ కార్యాలయానికి పంపాలని, సదరు వివరాలను కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, డిఆర్ఓ నాగేశ్వర రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, జిల్లా పరిషత్ సిఈఓ నాసర రెడ్డి, సిపిఓ అప్పలకొండ,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## తుగ్గలి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

- పట్టా భూమిలో అక్రమంగా సాగు చేసుకుంటూ
- దౌర్జన్యం చేస్తున్న వారిని భూమి నుండి తొలగించి
- బాధితుడు రాజశేఖర్కు న్యాయం చేయాలి
- బొందిమడుగుల టిఎం రమేష్ మాదిగ డిమాండ్



కర్నూలు సిటీ, జూలై 03, (మనం న్యూస్) : ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుగ్గలి మండలం బొందిమడుగుల గ్రామంలో మాదిగ మునెప్పకు సర్వేనెంబర్ 287/1ఎ విస్తీర్ణం ఐదు ఎకరాల భూమి అసైన్మెంట్ ద్వారా డి పట్టా పట్టాదారు పాస్ బుక్కులు ఆర్ ఎస్ ఆర్ 22%% అడంగల్ ఖాతా నెంబర్ 486 2212 మంజూరు చేసింది ఈ భూమిలో ఎలాంటి హక్కులు రికార్డులు లేని వ్యక్తులు అక్రమంగా దౌర్జన్యంతో ఒకఎకరా 47 సెంట్లు సాగు చేసుకుంటూ మాదిగ మునెప్ప కుమారుడు రాజశేఖర పై దౌర్జన్యం చేస్తున్నారు మా భూమిని అక్రమిం చుకున్నా వారిని తొలగించండి అని తుగ్గలి తాసిల్దార్కి అర్జీ ఇచ్చుకోగా మాదిగ మునెప్ప కుమారుడు రాజశేఖర్ చలానా కట్టి సర్వేర్ ద్వారా ఐదు ఎకరాల పట్టా భూమికి చుట్టుకొలతలు వేయించారు అక్రమంగా సాగు చేసుకుంటున్నా వారిని తొలగిపోవాలని ఈ భూమి మాదిగ మునెప్ప కుమారుడు రాజశేఖర్ కు చెందినదని సర్వేర్, హద్దులు వేయగా ఆ హద్దులను ఉద్దేశపూర్వకంగా దౌర్జన్యంతో తొలగించి బాధితుడు పట్టాదా రుడిపై అక్రమార్కులు దౌర్జన్యం చేస్తున్నారు. తక్షణమే తుగ్గలి తాసిల్దార్ స్పందించి మండల సర్వేయర్ ద్వారా 287/1ఎ విస్తీర్ణం ఐదు ఎకరంల పట్టా భూమిని చుట్టూ హద్దులు వేయించి బాధితుడు మాదిగ మునెప్ప కుమారుడు రాజశేఖర్కు న్యాయం చేయాలని తుగ్గలి తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి అనంతరం తాసిల్దార్కి వినతి పత్రం సమర్పించడమైనది. ఈ కార్యక్రమంలో యువసేన నాయకులు వడ్డే రంగస్వామి, యువసేన నాయకుడు తెలుగు శ్రీరాములు, రాజశేఖర్. నన్నూరు మద్దిలేటి ఏసోబు పుల్లన్న రాజు రామాంజనేయులు ప్రతాప్ బుజ్జమ్మ రోజమ్మ మునేశ్వరి నాగలక్ష్మి భూమిక లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

## భీమ్ ఆర్మీ చీఫ్ చంద్రశేఖర్ ఆజాద్‌కి జడ్ ప్లస్ భద్రత కేటాయించాలి

- దళితులకు లైసెన్స్ గన్స్ ఇవ్వాలి కర్నూలు జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా
- దండు వీరయ్య మాదిగ ఏపిఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు
- ఆజాద్ పై కాల్పులు జరిపిన దుండగులను వెంటనే అరెస్టు చేసి, శిక్షించాలి




కర్నూలు సిటీ, జూలై 03, (మనం న్యూస్) : ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య మాదిగ కర్నూలు కలెక్టర్ ఆఫీస్ ముం దు ధర్నా కార్యక్రమంలో మాట్లాడుతూ, మతోన్మాదంతో బుసలు కొడుతున్న దేశంలో రాజ్యాంగ హక్కులను పరిరక్షణకు, కుల అణిచివే తను వ్యతిరేఖిస్తూ భీమ్ ఆర్మీ చీఫ్ చంద్రశేఖర్ ఆజాద్ అనతికాలంలోనే దేశ వ్యాప్తంగా దళిత బహుజనులను సంఘటిత పరుస్తూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేఖ విధానాలను వ్యతిరేఖంగా ఉద్యమిస్తున్న తరుణంలో మనువాదంతో కొట్టుమిట్టాడుతున్న కేంద్ర ప్రభుత్వం ఆజాద్ పోరాటాన్ని జీర్ణించుకోలేక అడ్డదారిలో అంతమొందించాలనే ఉద్దేశంతో కాల్పులకు తెగబడటం సిగ్గుచేటన్నారు. కేంద్ర ప్రభుత్వానికి రాజ్యాంగం పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న వెంటనే భీమ్ ఆర్మీ చీఫ్ చంద్రశేఖర్ ఆజాద్ కు జడ్ ప్లస్ భద్రత కల్పించాలని, అలాగే కాల్పులకు పాల్పడిన దుండగులను వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. తదనంతరం జిల్లా కలెక్టర్కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది.ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా నాయకులు బైరాపురం రాజు,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఆంజనేయులు వెంకటాద్రి,సూరిబాబు, దేవిపుత్ర, మీసాల బాబు ఎమ్మార్పీఎస్ మహిళా నాయకురాలు, భీమ్ ఆర్మీ రాష్ట్ర కన్వీనర్ విజయ్ భాస్కర్ పాల్గొన్నారు.

## టిజి భరత్ సమక్షంలో టిడిపిలోకి చేరికలు





కర్నూలు సిటీ, జూలై 03, (మనం న్యూస్) : రానున్న ఎన్నికల్లో టిడి పి గెలిస్తేనే రాష్ట్రం అభివద్ధి చెందుతుందని కర్నూలు నియోజకవర్గ తెలు గుదేశం పార్టీ ఇంఛార్జి టిజి భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని ఈసీ ఎం కాంపౌండ్ ప్రజలు టిడిపి నేత డిగ్ జామ్ నాగరాజు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. టిజి భరత్ వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా టిజి భరత్ మాట్లాడుతూ స్థానికులు టిడిపిలో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ గెలిస్తేనే రాష్ట్రం అభివద్ధి చెందుతుందని.. అలాగే కర్నూల్లో తాను ఎమ్మెల్యే అయితే ఊహించని విధంగా అభివద్ధి కార్యక్ర మాలు చేస్తానన్నారు. ఈ కార్యక్రమానికి విద్యుత్ సరఫరా తీసివేయడం దురదష్టకరమని, కర్నూలు నగరంలో అన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండి ఇక్కడ మాత్రం తీసివేయడం, దీనిపై అధికారులను సంప్రదించినా ఎలాంటి స్పందన లేకపోవడం మంచి సంప్రదాయం కాదన్నారు. తమ కుటుంబం దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్నా ఏనాడూ ఇలాంటి రాజకీయాలు చేయలేదన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులను సైతం తాము గౌరవిస్తామని భరత్ తెలిపారు. ఇలాంటి రాజకీయాలు ఇప్పటి కైనా మానుకోవాలన్నారు. ఇక ప్రజలు అన్ని గమనిస్తున్నారని.. ఏం జరుగుతుందో వారే అర్థం చేసుకుంటారన్నారు. మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న ఈ ప్రాంతంలోనే సమస్యలు ఉంటే మిగతా ప్రాంతాల్లో ఎలాంటి పరిస్థితి ఉందో అర్థం చేసుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమం లో టిడిపి నేతలు గున్నా మార్క్, గణేష్, విక్రమ్ సింగ్, రామాంజ నేయులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా గురు పౌర్ణమి వేడుకలు



హోళగుంద, జూలై 03, (మనం న్యూస్) : మండల కేంద్రం హోళగుంద లోని శిరిడి సాయి ఆశ్రమం నందు వెలసిన సాయిబాబా ఆలయంలో మండల ప్రజలు గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గత రెండు రోజులుగా సాయిబాబా దేవాలయం నందు వైభవంగా కార్యక్రమాలు నిర్వహించి, సోమవారం గురు పౌర్ణమి పురస్కరించుకుని బాబా వారికి కాకడ హారతి, పుష్పాభిషేకము, సాయి చందనోత్సవము తదితర ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తుల తమ మొక్కుబడులను తీర్చుకున్నారు. అనంతరం షిరిడి సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇరు వర్గాలపై బైండోవర్ కేసులు నమోదు

మంత్రాలయం, జూలై 03, (మనం న్యూస్) : స్థలం విషయంలో ఇరువర్గాల పై బైండర్ కేసులు నమోదు చేసినట్లు మాధవరం ఎస్ఐ కిరణ్ బాబు సోమవారం తెలిపారు.ఆయన తెలిపిన సమాచారం మేరకు, మండల పరిధిలోని మాధవరం గ్రామంలోని రాయచూరు రోడ్డు లో సర్వే నెంబర్ 251 లో 34.5 సెంట్లు విషయం గ్రామానికి చెందిన బంగి నాగప్ప, భీమ రాయుడు, బోయ నరసింహులు, చెట్నహళ్ళి గ్రామానికి చెందిన చాకలి రామదాసు, రాంపురం గ్రామానికి చెందిన మహమ్మద్ అలీలు స్థలం విషయంలో ముందస్తు గొడవలు జరగకుండా ఉండేందుకు మంత్రాలయం తహశీల్దార్ చంద్ర శేఖర్ కు దగ్గర పంపివారిపై బైండర్ కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

## 14 సంవత్సరాలలోపు పిల్లలను పనిలో పెట్టుకోవడం నేరం

- 14 సంవత్సరాల లోపు పిల్లలు పనిలో కాదు బడిలో ఉండాలి
- జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ,డాక్టర్ ఐ. కరుణ కుమార్

చిత్తూరు, జూలై 3, మనం న్యూస్ : 14 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకోవడం చట్ట రీత్యా నేరంని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ. కరుణ కుమార్ తెలిపారు.సోమవారం ఉదయం జిల్లా కోర్టు ఆవరణలో ఉన్న న్యాయ సదన్ భవనం నందు నిర్వహిం చిన మీడియా సమావేశంలో జడ్జి మాట్లాడుతూ 14 సంవత్సరం లోపు పిల్లలను పనిలో పెట్టుకోవడం చట్ట రీత్యా నేరమని తెలిపారు. ఆర్టికల్ 21 జీవించే హక్కు అందరికి ఉందని, అదే విధంగా 14 సంవత్సరంలోపు పిల్లలకు నిర్బంధ విద్యను అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. 14 సంవత్సరంలో లోపు పిల్లలు అందరు బడిలో ఉండాలి కానీ పనిలో కాదన్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితుల వల్ల కుటుంబ సభ్యులు తమ పిల్లలను పనిలో పెట్టడం జరుగుతుందని, అలాంటి వారిని గుర్తించి పిల్లలను పనిలో కాదు బడికి పంపిం చాలని వారికి అవగాహన కల్పించాలన్నారు. జిల్లా కార్మిక శాఖ, స్త్రీ శిశు సంక్షేమ, పోలీస్ దిశ శాఖల కు సంబంధించిన అధికా రుల తో కలసి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ గత నెల జూన్ 1వ తేదీ నుండి జూన్ 30వ తేదీ వరకు జిల్లాలో బాలల హక్కులు పై సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. వివిధ పరిశ్రమల్లోను హోటల్ లోను,మార్కెట్లు నందు పనిచేస్తున్న 14 సంవత్సరాల లోపు 25 మంది పిల్లలను గుర్తించి వారిని పనుల నుండి విముక్తి చేయడం జరిగిందని తెలిపారు. పిల్లలు బడికి వెళుతున్నారా లేదా అని పరిశీలించ వలసిన బాధ్యత తల్లిదం డ్రులపై కూడా ఉందన్నారు. తల్లిదం డ్రులు తమ పిల్లలు సక్రమంగా బడికి వెళుతున్నారు లేదని పరిశీలించుకో వాలన్నారు.

# కపిల్ దేవ్ వీరోచిత ఇన్నింగ్స్..

### వీడియో ఎందుకు లేదు..
### అసలు ఆరోజు ఏం జరిగింది.?

భారత క్రికెట్‌లో చారిత్రాత్మక విజయాల ప్రస్తావన వచ్చినప్పుల్లా 1983 వరల్ కప్ గుర్తుకొస్తుంది. ఆ ఏడాది కపిల్దేవ్ సారథ్యంలోని భారత జట్టు ఫైనల్లో డిఫెండింగ్ చాంపియన్ వెస్టిండీస్‌ను మట్టి కరిపించింది. తొలిసారి విశ్వ విజేతగా అవత రించింది. అప్పటివరకు అనామక జట్టు అనే ముద్ర ఉన్న టీమిండియా ఆ టోర్నీతో ప్రపంచానికి తన శక్తిని చాటి చెప్పింది. ఆ వరల్ కప్ సెమీఫైనల్లో జింబాబ్వేపై 24 ఏళ్ల కపిల్ ఆడిన చిరస్మరణీయ ఇన్నింగ్స్(175 నాటౌట్)ను అభిమానులు ఎప్పటికీ మర్చి పోలేరు. అయితే.. అతడి ఆటకు సంబంధించిన వీడియో రికార్డు మాత్రం అందుబాటులో లేకపోవడం బాధాకరం. భారత కెప్టెన్ ఇన్నింగ్స్ రికార్డు కాకపోవడానికి కారణం ఏంటో తెలుసా..? అసలు ఆరోజు ఏం జరిగిందంటే..? భారత జట్టు ఏమాత్రం అంచనాలు లేకుండా లండన్ వెళ్లింది. లీగ్ మ్యాచుల్లో ఓటమితో ఫ్యాన్సును నిరాశ పరిచింది. ఆ తర్వాత పుంజుకున్న భారత్ అద్వితీయ ఆటతో పెద్ద జట్లకు షాకిచ్చింది. కీలకమైన సెమీఫైనల్లో కపిల్ దేవ్ మెరుపు బ్యాటింగ్‌తో జట్టుకు భారీ విజయాన్ని అందించాడు. రోయల్ టన్బ్రిడ్జ్ వెల్స్లో జింబాబ్వేపై గెలవక తప్పని మ్యాచ్‌లో కపిల్‌దేవ్ బెబ్బులిలా గర్జించాడు. 17 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయిన జట్టును తన సంచలన ఇన్నింగ్స్‌లో ఆదుకున్నాడు.

ఆరో స్థానంలో క్రీజులోకి వచ్చిన కపిల్ ఫోర్లు, సిక్సర్లతో జింబాబ్వే బౌలర్లపై విరుచుకుపడ్డాడు. డు. 138 బంతుల్లోనే అజేయంగా 175 పరుగులు చేసి ఔరా అనిపించాడు. అయితే.. కపిల్ ఇన్నింగ్సుకు సంబంధించిన ఫుటేజీ (వీడియో రికార్డింగ్) రికార్డు కాలేదు. అందరూ అనుకుంటున్నట్టు అందుకు కారణం బీబీసీ సమ్మె కాదు. అసలు విషయం ఏంటంటే..?

### అదే రోజు 4 మ్యాచ్లు

1983 జూన్ 18న నాలుగు మ్యాచ్లు జరిగాయి. లార్డ్స్ వెస్టిండీస్ - ఆస్ట్రేలియా, మాంచెస్టర్లోని ఓల్ ట్రాఫోర్డ్లో ఇంగ్లండ్ - పాకిస్థాన్, డెర్బీలోని కౌంటీ గ్రౌండ్లో న్యూజిలాండ్ - శ్రీలంక జట్లు తలపడ్డాయి. టన్బ్రిడ్జ్ వెల్స్‌లో భారత్ - జింబాబ్వే మ్యాచ్ జరిగింది. ప్రపంచకప్ కవరేజీకి ఏకైక బ్రాడ్‌కాస్టర్ అయిన బీబీసీ మొదటి రెండు మ్యాచ్‌లను ప్రత్యక్ష ప్రసారం చేసింది. భారత్-జింబాబ్వే మ్యాచును అంతగా పట్టించుకోలేదు. అంతకుముందు మ్యాచుల్లో భారత జట్టు పేలవ ప్రదర్శన కనబరిచింది. దాంతో, భారత్ - జింబాబ్వే, న్యూజిలాండ్ - శ్రీలంక జట్ల మ్యాచ్ హైలైట్స్ను మాత్రమే రికార్డు చేయాలని నిర్ణయించుకుంది. దాంతో.. టీమిండియా మ్యాచ్ జరిగే స్టేడియంలో ఒక్క కెమెరా కూడా పెట్టలేదు. అయితే.. బీబీసీ నిర్లక్ష్యానికి చెంపపెట్టులా కపిల్ సేన సంచలన విజయం నమోదు చేసింది. ప్రత్యక్ష ప్రసారం లేకపోతేనేం.. కపిల్ బ్లాస్టింగ్ ఇన్నింగ్సుకు దిగ్గజ క్రికెటర్లు, వేలా ది మంది అభిమానులు సాక్ష్యంగా నిలిచారు.

### నాకేం బాధగా లేదు

జింబాబ్వేపై తన ఇన్నింగ్స్ రికార్డు కాకపోవడంపై కపిల్ ఓ సందర్భంలో స్పందించాడు. మీడియా ఆ మ్యాచ్ను విస్మరించినా క్రికెట్ ప్రేమికుల గుండెల్లో తన ఇన్నింగ్స్ ఎప్పటికీ చిరస్థాయిగా ఉంటుందని పేర్కొన్నాడు. ''నా ఇన్నింగ్స్ గుర్తులు లేనందుకు చింతించడం లేదు. ఇందులో పశ్చాత్తాపడడానికి ఏముంది? భారత జట్టు 1983 వరల్ కప్ గెలిచింది. ఆ విషయాన్నిగుర్తుంచుకోవడం ముఖ్యం'' అని ఈ లెజెండరీ క్రికెటర్ చెప్పుకొచ్చాడు. భారత్కు తొలి ప్రపంచకప్ అందించిన కపిల్ దేవ్ జీవితం ఆధారంగా బాలీవుడ్లో '83' సినిమా(83 మూవీ) తెరకెక్కింది. అందులో అతను జింబాబ్వేపై ఆడిన 175 పరుగుల చారిత్రక ఇన్నింగ్సుకు ప్రత్యేక స్థానం లభించింది.





## క్రీడాస్ఫూర్తి అంటే ఇది.. రనౌట్ అప్పీల్

# వెనక్కి తీసుకున్న ధోనీ

యాషెస్ సిరీస్‌లో తొలి రెండు టెస్టుల్లో నెగ్గిన ఆస్ట్రేలియాపై మైదానం లోపలా, బయటా తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. లారడ్స్ వేదికగా జరిగిన రెండో టెస్టులో ఇంగ్లండ్ ఆటగాడు బెయిర్‌స్టోను ఔట్ చేసిన విధానం వివాదాస్పదం కావడమే అందుకు కారణం. దాంతో, మరోసారి కంగారూల క్రీడాస్ఫూర్తిచర్చకు వచ్చింది. ఈ సందర్భంగా భారత మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ ప్రదర్శించిన క్రీడా స్ఫూర్తిని గుర్తు చేస్తున్నారు.

పన్నెండేళ్ల క్రితం భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య దాదాపు ఇలాంటి ఘటనే జరిగింది. కానీ, అప్పుడు టీమ్ఇండియా కెప్టెన్‌గా ఉన్న ధోనీ క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాడు. ఔటై పెవిలియన్‌కు చేరిన ఇయాన్ బెల్‌ను మళ్లీ క్రీజులోకి ఆహ్వానించాడు. నాటింగ్హామ్ స్టేడియం ఈ సంఘటనకు వేదికైంది.

### టీ విరామం అనంతరం

ఇషాంత్ శర్మ వేసిన బంతిని మోర్గాన్ లెగ్సైడ్ ఆడాడు. ప్రవీణ్ కుమార్ బౌండరీ లైన్ సమీపంలో డైవ్ చేసి బంతిని ఆపాడు. బంతిని ధోనీ వైపు విసిరాడు. బంతి అందుకున్న మహీ వికెట్లను పడగొట్టాడు. అయితే.. బాల్ బౌండరీ లైన్ దాటి ఉంటుందని అనుకున్న ఇయాన్ బెల్, మోర్గాన్ క్రీజు బయటే నిల్చున్నారు. బంతి బౌండరీని తాకిందా? లేదా? అని నిర్ధారించుకునేందుకు థర్డ్ అంపైర్ను సంప్రదించగా.. ఫోర్ కాదని చెప్పాడు. బెల్ను రనౌట్‌గా ప్రకటించాడు. ఈ సమయంలో ధోనీ రనౌట్ అప్పీల్ను వెనక్కి తీసుకుంటున్నామని అంపైర్లకు చెప్పాడు. దీంతో, టీ విరామం అనంతరం బెల్ను తిరిగి బ్యాటింగ్కు ఆహ్వానించి క్రీడాలోకానికి ఆదర్శంగా నిలిచాడు. అందకుగానూ ధోనీకి ఐసీసీ 2020లో అవార్డు ప్రదానం చేసింది.

### ఓవర్ పూర్తయిందనుకొని..

యాషెస్ రెండో టెస్టు రనౌట్ వ్యవహారంలో బెయిర్‌స్టో తొందరపాటు కూడా ఉంది. చివరి రోజు ఇంగ్లండ్ 193/5తో మంచి స్థితిలో ఉంది. ఆ సమయంలో బెయిర్స్టో వికెట్ సమర్పించుకున్నాడు. గ్రీన్ వేసిన లో బౌన్సర్ను తప్పించుకునేందుకు కిందకు వంగిన అతను.. ఓవర్ పూర్తయిందనుకొని క్రీజు దాటాడు. కానీ, బంతిని అందుకున్న కీపర్ అలెక్స్ కారీ స్టంప్స్ పడగొట్టాడు. ఆసీస్ ఆటగాళ్లంతా అప్పీల్ చేయగా.. థర్డ్ అంపైర్ బెయిర్‌స్టోని ఔట్‌గా ప్రకటించాడు. ఈ అంశంపై లార్డ్స్లోని లాంజ్లోనూ తీవ్ర చర్చలు జరిగాయి. కంగారూ ఆటగాళ్లు అప్పీల్ వెనక్కి తీసుకొని ఉంటే బాగుండేదని పలువురు అభిప్రాయపడ్డారు. ఆసీస్ ఆటగాళ్లను చీటర్స్ అంటూ అభిమానులు తమ అక్కసు వెళ్లగక్కారు. తొలి రెండు టెస్టులు నెగ్గిన ఆసీస్ ఐదు టెస్టుల సిరీస్లో 2-0తో ఆధిక్యంలో ఉంది. కీలకమైన మూడో టెస్టు లీడ్స్‌లో జూలై 6న మొదలవ్వనుంది.

## కొన్ని రోజులుగా నిద్ర పోలేదంటూ

# భావోద్వేగానికి గురైన దుల్కర్ సల్మాన్..

మలయాళ సూపర్ స్టార్ మమ్ముట్టి తనయుడిగా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు దుల్కర్ సల్మాన్. 'మహానటి', 'సీతారామం' వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు చేరువయ్యాడు. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ వ్యక్తిగత, ప్రొఫెషనల్ లైఫ్ గురించి దుల్కర్ సల్మాన్ ఎప్పటికప్పుడు అభిమానులకు అప్ డేట్ ఇస్తుంటాడు. ఆదివారం రాత్రి కూడా దుల్కర్ సల్మాన్ ఓ వీడియోను షేర్ చేశాడు. ఆ వీడియోలో నటుడు ఎమోషనల్ అయ్యాడు. కళ్లు తుడుచుకుంటూ భావోద్వేగానికి గురయ్యాడు. మలయాళ సూపర్ స్టార్ మమ్ముట్టి తనయుడిగా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు దుల్కర్ సల్మాన్. భాషతో సంబంధం లేకుండా.. అన్ని రకాల పాత్రల్లో ఒదిగిపో తూ టాలెంట్ హీరోగా రాణిస్తున్నాడు. 'మహానటి', 'సీతారామం' వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు చేరువయ్యాడు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ వ్యక్తిగత, ప్రొఫెషనల్ లైఫ్ గురించి దుల్కర్ సల్మాన్ ఎప్పటికప్పుడు అభిమానులకు అప్ డేట్ ఇస్తుంటాడు.కాగా, ఆదివారం రాత్రి కూడా దుల్కర్ సల్మాన్ ఓ వీడియోను షేర్ చేశాడు. ఆ వీడియోలో నటుడు ఎమోషనల్ అయ్యాడు. కళ్లు తుడుచుకుంటూ భావోద్వేగానికి గురయ్యాడు. 'ఓ సంఘటన కారణంగా కొంతకాలంగా నిద్రపోలేదు. అన్ని విషయాలు ఒకలా ఉండవు. నా జీవితంలో ఇలాంటి సంఘటన తొలిసారి అనుభవిస్తు న్నాను. పరిస్థితులు మారి పోయాయి. కానీ, దాన్ని నా మనసులో నుంచి చెరపలేకపోతున్నా. దాని గురించి చెప్పాలనుకుంటున్నా. కానీ, చెప్పలేకపోతున్నా' అంటూ వీడియోలో తన బాధను వ్యక్తపరిచే ప్రయత్నం చేశాడు. ఆ తర్వాత కొద్దిసేపటికే దుల్కర్ ఆ వీడియోను డిలీట్ చేశాడు. అయితే,



అప్పటికే కొందరు అభిమానులు ఆ వీడియోన్ డౌన్ లోడ్ చేసేశారు. ప్రస్తుతం ఈ వీడియో వైరల్‌గా మారింది. ఇది చూసిన అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 'దుల్కర్ సల్మాన్‌కు ఏమైంది' 'మీరు ఏం చెప్పాలను కుంటున్నారు..?' అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.

# భోళా శంకర్ షూటింగ్ పూర్తి..

### మెహర్ రమేష్ ఎమోషనల్ ట్వీట్

హ్యాట్రిక్ ఫ్లాప్‌ల తర్వాత వాల్తేరు వీరయ్యతో తిరుగులేని కంబ్యాక్ ఇచ్చాడు చిరు. మిక్స్డ్ టాక్‌తో రెండోందల కోట్ల గ్రాస్‌ను కలెక్ట్ చేయడం చిరుకే సాధ్యం అయింది. డిస్ట్రిబ్యూటర్లు సైతం ఈ సినిమాతో కోట్లల్లో లాభం పొందారు. ఇక ప్రస్తుతం చిరు అదే జోష్‌తో భోళా శంకర్‌ను పూర్తి చేసే పనిలో పడ్డాడు. మెహర్ రమేష్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ఆగస్టు 11న రిలీజ్ కానుంది. ఇప్పటివరకు రిలీజైన పోస్టర్లు, లిరికల్ సాంగ్ కాస్త మంచి హైపే తెచ్చిపెట్టాయి. అయితే ఇటీవలే రిలీజైన టీజర్ మాత్రం మెగా ఫ్యాన్స్‌లో పూనకాలు తెప్పించింది. మెహర్ రమేష్ వింటేజ్ బాస్ను చూపించే ప్రయత్నం చేశాడు. ఇక ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమా షూటింగ్ పూర్తయింది. దర్శకుడు మెహర్ రమేష్ సోషల్ మీడియా వేదికగా ఈ విషయాన్ని పంచుకున్నాడు. ఈ సినిమా కోసం తమ టీమ్ మొత్తం విరామం లేకుండా పనిచేసిందని తెలిపాడు. ప్రస్తుతం ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటుంది. ఈ సినిమా తమిళంలో సూపర్ హిట్టయిన వేదాళంకు రీమేక్‌గా తెరకెక్కుతుంది. సిస్టర్ సెంటిమెంట్ ప్రధానంగా సాగే ఈ సినిమాలో చిరుకు చెల్లెలిగా కీర్తి సురేష్ నటిస్తుంది. తమన్నా హీరోయిన్గా కనిపించనుంది. మెహర్ రమేష్ దాదాపు పదేళ్ల తర్వాత మళ్లీ ఈ సినిమాతో మెగా ఫోన్ పట్టాడు. తమన్నా హీరోయిన్గా నటిస్తున్న ఈ సినిమాను ఏకే ఎంటర్టైనమెంట్స్, క్రియేటీవ్ కమర్శియల్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.



మనం సినిమా
manamcinema

# దక్ష గ్లామర్ విస్ఫోటనం

హాట్ ఫోజులతో యువతని చిత్తు చేస్తూనే ఉంది దక్ష నాగర్కర్. మంచి సినిమా పడితే తనని తాను ప్రూవ్ చేసుకోవాలని దక్ష నాగర్కర్ ప్రస్తుతం గట్టిగా ప్రయత్నిస్తోంది. మరి మంచి సినిమా పడాలి అంటే సోషల్ మీడియాలో గ్లామర్ షో చేయాలని ఈ మధ్య విచ్చలవిడిగా దక్ష నాగర్కర్ అందాల ప్రదర్శన మొదలుపెట్టింది. దీంతో, తాను గ్లామర్ రోల్స్ కు చేస్తానని మేకర్స్‌కి దక్ష నాగర్కర్ డైరెక్ట్‌గా సంకేతాలు పంపుతోంది. తాజాగా దక్ష నాగర్కర్ గ్లామర్ విస్ఫోటనం సృష్టించింది. స్వేచ్ఛగా ఫోటో షూట్‌లు చేసి కుర్రాళ్ళకి చెమటలు పట్టించింది. ఏకంగా టాప్‌లో సగం చూపించేస్తూ దక్ష బ్లాస్టింగ్ ఫోజులు ఇచ్చింది. నెటిజన్లు మతి చెడగొట్టేలా ఉన్న దక్ష నాగర్కర్ క్లీవేజ్ షో ప్రస్తుతం రచ్చ చేసింది. దీనికితోడు తన హాట్ లిప్స్ అండ్ మత్తు చూపులతో దక్ష నాగర్కర్ డస్కీ ఫోజులను కసికసిగా ఇచ్చేసింది. మొత్తానికి దక్ష నాగర్కర్ గ్లామర్ బ్లాస్టింగ్ ట్రీట్ దెబ్బకు.. ఇది మామూలు హాట్‌నెస్ కాదు అంటూ కుర్రాళ్లు మెసేజ్‌లు పోస్ట్ చేసున్నారు. దక్ష ఫొటోస్‌కి ఫైర్ అండ్ లవ్ ఎమోజీలతో మోతెక్కిస్తున్నారు. మరి దక్ష హాట్ లుక్స్ పై మీరూ ఓ లుక్కేయండి.



Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.